


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 10-02-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 148 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## న్యాయం చేయాల్సిందే

- స్పీకర్ పోడియంను చుట్టుముట్టిన ఎంపీలు
- పార్లమెంట్ ఆవరణలో తెదేపా ఎంపీల నిరసన
- మార్చి 5కు లోక్‌సభ వాయిదా



దిల్లీ : ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఎంపీల ఆందోళన లోక్‌సభలో కొనసాగింది. విభజన చట్టంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలంటూ తెదేపా, వైకాపా ఎంపీలు స్పీకర్ పోడియం చుట్టుముట్టి నిరసన చేపట్టారు. పార్లమెంట్‌లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నినాదాలు చేశారు. సభ్యులు శాంతించకపోవడంతో స్పీకర్ సుమిత్రా మహాజన్ సభను మార్చి 5కు వాయిదా వేశారు. అంతకుముందు సమావేశాలు ప్రారంభంకాగానే ఏపీకి జరిగిన అన్యాయంపై సభ్యులు ఆందోళనకు దిగడంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. తిరిగి సమావేశాలు ప్రారంభమైనా.. పరిస్థితిలో మార్పు లేకపోవడంతో సభ మార్చి 5కు వాయిదా పడింది. అటు రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. తెదేపా, కాంగ్రెస్ సభ్యులు ఆందోళనతో మొదట 12 గంటలకు వాయిదా పడిన రాజ్యసభ తిరిగి ప్రారంభం కాగానే మరోసారి సభ్యులు నిరసనకు దిగారు. దీంతో సమావేశాలు మధ్యాహ్నం 2.30 గంటలకు వాయిదా పడ్డాయి.

**పార్లమెంట్ ఆవరణలో తెదేపా ఎంపీల నిరసన**

అంతకు ముందు పార్లమెంట్ ఆవరణలో తెదేపా ఎంపీలు నిరసన చేపట్టారు. పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద ఎంపీలు ఆందోళనకు దిగారు. వెంకటేశ్వరస్వామి పాదాల సాక్షిగా మోదీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఏపీకి న్యాయం చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. విభజన హామీలు అమలుచేయాలని డిమాండ్ చేశారు.

## ఏపీ భవన్ వద్ద కాంగ్రెస్ నిరసన




దిల్లీ: విభజన చట్టలోని హామీలను అమలు చేయాలని కోరుతూ ఏపీ కాంగ్రెస్ నేతలు దిల్లీలోని ఏపీ భవన్ వద్ద నిరసన చేపట్టారు. ఏపీ భవన్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులు పట్టుకుని ఏపీకి న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, ఎంపీ కేవీపీ రామచంద్రరావు, తరువాయి 2లో


## వినూత్న వేషధారణలో..




ఈ నిరసన కార్యక్రమంలో వినూత్న వేషధారణలో ఎంపీ శివప్రసాద్ పాల్గొన్నారు. వెంకటేశ్వరస్వామి, విజయవాడ కనకదుర్గమ్మ తనను ఆవహించారని ఆయన చెప్పారు. వెంకటేశ్వరస్వామి సన్నిధిలో మోదీ హామీలు ఇచ్చి మరిచిపోయారని.. ఇందుకు పార్లమెంట్ సాక్షిగా హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కేంద్రం లెక్కచేయడం లేదని అన్నారు. ఏపీలో కాంగ్రెస్‌కు ఎలాంటి గతిపట్టిందో.. భాజపాకు కూడా అలాంటి పరిస్థితే వస్తుందని హెచ్చరించారు.

## ప్రధాని ప్రసంగానికి అడ్డుపడకూడదు

- కాంగ్రెస్ ప్రజాస్వామ్యానికి తూట్లుపొడుస్తోంది
- కాంగ్రీ తీరుపై మోదీ మండిపాటు
- భాజపా ఎంపీలకు ప్రధాని దిశానిర్దేశం



దిల్లీ: కేంద్ర ప్రభుత్వం చేపడుతోన్న పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ప్రధాని నరేంద్ర మోదీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. శుక్రవారం జరిగిన పార్లమెంటరీ పార్టీ భేటీలో ఆయన భాజపా ఎంపీలను ఉద్దేశించి ప్రసంగించారు.

పార్లమెంట్‌లో విపక్ష సభ్యులు కొత్త సంప్రదాయానికి తెరలేపారన్నారు. రాష్ట్రపతి ఉపన్యాసానికి ధన్యవాదాలు తెలిపే ప్రధాని ప్రసంగానికి అడ్డుపడకూడదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యం సంస్కృతికి తూట్లు పొడుస్తోందని విమర్శించారు. అధికారం ఉన్నప్పుడు ఒకరకంగా, లేనప్పుడు మరోరకంగా వ్యవహరిస్తున్నారని మోదీ మండిపడ్డారు.

## అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం

**ఏపీ సచివాలయ ఉద్యోగుల ర్యాలీ**

అమరావతి: విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అమరావతిలో సచివాలయ ఉద్యోగులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్రం తీరును నిరసిస్తూ భోజన విరామ సమయంలో అమరావతి సచివాలయంలో ఉద్యోగులు ర్యాలీ చేస్తూ నిరసన తెలియచేశారు. విభజన హామీల విషయంలో రాష్ట్రానికి అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోబోమని ఉద్యోగులు హెచ్చరించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు 29 సార్లు దిల్లీ వెళ్లి విజ్ఞాపన చేసినా పట్టించుకోకపోవడం సరికాదని వ్యాఖ్యానించారు. తరువాయి 2లో


## 2 కోట్లతో ఎర్రమట్టిదిబ్బలు పర్యాటక ప్రాంతం అభివృద్ధి పనులు



భీమునిపట్నంః విశాఖపట్నం పర్యాటక పరంగా ఎంతో అభివృద్ధి చెందుతోందని అందుకు ఆదేశాలకనుగుణంగా పర్యాటకులకు సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఉదయం మంత్రి విశాఖపట్నం ఐఎన్ఎస్ కళింగ సముద్ర తీరంలో ఉన్న ఎర్రమట్టి దిబ్బలు ప్రాంతంలో పర్యాటకులనకు సౌకర్యాలను కల్పించడానికి గాను రూపాయలు 2 కోట్లతో పనులకు శంఖుస్థాపన గావించారు. రాష్ట్ర పర్యాటక శాఖ ఆద్వర్యంలో ఈ పనులు చేపట్టబడినవి. ఈ సందర్భంగా మంత్రి గంటా మాట్లాడుతూ విశాఖపట్నం పర్యాటక పరంగా ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంటోందని, ఇతర రాష్ట్రాల నుండే కాక విదేశాల నుండి కూడా పర్యాటకులు వస్తున్నారన్నారు. విశాఖ బీచ్‌లో ఉన్న ఎర్రమట్టి దిబ్బలు ఎంతో కాలంగా పర్యాటకులకు ఆకర్షణీయమైన ప్రాంతమని ఇక్కడ పర్యాటకుల సౌకర్యార్థము బిచ్ రెస్టారెంట్‌లు, 100 కార్లు, 300 ద్విచక్ర వాహనాలకు పార్కింగ్ సౌకర్యం, పిల్లల ఆట స్థలము, ఆఫీసు, సెక్యూరిటీ రూములు హైమాస్ట్ లైట్లతో ఇల్యూమినేషన్, 5 బీచ్ షాక్స్ రైన్ వాటర్ షెల్టర్లు), బెంచీలు, గొడుగులు, అవెన్యూ ప్లాంటేషన్ తదితర పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. విశాఖపట్నం తరువాయి 2లో

## ఎందుకిలా?


- ఏమీ అర్థం కావట్లేదు
- కేంద్ర విధానాలపై నిరాసక్తత
- తెదేపా ఎంపీలతో అద్వానీ మంతనాలు



దిల్లీ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై లోక్‌సభలో ఆందోళన కొనసాగిస్తున్న తెదేపా ఎంపీలతో భాజపా సీనియర్ నేత ఎల్‌కే అద్వాణీ మాట్లాడారు. సుమారు 10 నిమిషాల తరువాయి 2లో

## చంద్రబాబుపై నిఘా పెట్టాలి

**సీఈసీని కోరిన ఎంపీ విజయసాయిరెడ్డి**



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌లో విపక్ష ఎమ్మెల్యేలను అధికార టీడీపీ ప్రలోభాలకు గురి చేస్తోందని కేంద్ర ఎన్నికల సంఘానికి వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు చేసింది. ఎంపీ వి. విజయసాయిరెడ్డి ప్రధాన ఎన్నికల కమిషనర్ ఓపీ రావత్‌ను కలిసి ఈ మేరకు ఫిర్యాదు చేశారు. తరువాయి 2లో




## ప్రగతిపథాన విశాఖ ఉక్కు



సమావేశంలో మాట్లాడుతున్న విశాఖ ఉక్కు చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ మధుసూదన్

- పలు అవార్డులు 'ఉక్కు'ళ సొంతం
- ఉత్పత్తి స్థిరీకరణ, పర్యావరణ హితం సొంతం
- ప్రోత్సాహకరంగా వృద్ధి రేటు సాధన
- ఉక్కు సీఎండీ మధుసూదన్

విశాఖపట్నంః 2017-2018 సంవత్సరానికి గాను ఎన్నో ఉన్నత లక్ష్యాలను సాధించిన ఘతన విశాఖ స్టీల్ ప్లాంట్‌కు దక్కడం విశేషమని ఉక్కు చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ మధుసూదన్ పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విశాఖ ఉక్కు రికార్డుల గురించి వివరించి దాని విశిష్టతను, అది సాధించిన ఘనతను, దక్కించుకున్న అనేక అవార్డులను గురించి వివరించారు. ఈ సంవత్సరం అది చాలా ప్రోత్సాహకరమైన ఫలితాలను సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. సంస్థలోని అన్ని విభాగలలో మంచి ఫలితాలను నమోదు చేసినట్లు తెలిపారు. సంస్థ ఉద్యోగులు అంకిత భావంతో పని చేయడం, తరువాయి 2లో

## మెహర్ డిగ్రీ కళాశాల ఆద్వర్యంలో మెగా రక్తదాన శిభిరం




గాజువాక: మెహర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఎన్ ఎస్ ఎస్ యూనిట్, ఎన్‌టిఆర్ ట్రస్టు సంయుక్తంగా నిర్వహించిన ఈ రక్తదాన శిభిరంలో ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొని రక్తం దానం చేసారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక తెదేపా ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ సేవా గుణాన్ని కల్గివుండాలని కోరారు. మెహర్ కళాశాల ఆద్వర్యంలో రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. రక్తదానం వలన ఆపదలో ఉన్న మరోకరికి ప్రాణదానం చేసినట్లేనన్నారు. కళాశాల డైరెక్టర్ బి. శ్రీనివాసరావు, డి. కృష్ణకుమార్‌లు మాట్లాడుతూ రక్తదానం అందక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఇటువంటి సమస్యను భవిష్యత్‌లో తలెత్తకుండా వుండేందుకు ఆరోగ్యంగా ఉన్న ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయాలని కోరారు. రక్తదానం వలన అపోహాలు తొలగించవలసిన బాధ్యత యువత పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రఫీ, నెల్లిసాధురావు, కళాశాల ప్రిన్సిపాల్ సీతామహాలక్ష్మి, ఎన్ఎస్ఎస్ యూనిట్ కో-ఆర్డినేటర్ రాము, ఉపాధ్యాయులు, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాదిపై ఆశక్తి చూపాలి

సింధియా: ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాదిపై ఆశక్తి చూపాలని, తద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని థాన్ ఫౌండేషన్ మల్కాపురం జోన్ కో-ఆర్డినేటర్ మురళీ అన్నారు. జీవీయంసీ 48వ వార్డు తెలుగుదేశం కాలనీలో థాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళాంజీయా గ్రూప్‌లో ఉన్న సుమారు 45మంది మహిళలకు టైలరింగ్‌లో ఉచితంగా శిక్షణ నిస్తున్న కేంద్రాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. మహిళకు స్వయం ఉపాధి ద్వారా కలిగే ప్రయోజనాలపై అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుట్టుమిషన్ కేంద్రంలో శిక్షణ పొందుతున్న ప్రతీ ఒక్కరికీ మూడు నెలల శిక్షణ కాలం పూర్తయిన తరువాత ధృవీకరణ పత్రాలతో పాటు కుట్టుమిషన్ లను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితిలో కుటుంబంలోని ఒక్కరి ఆదాయం సరిపడగా లేదని కుటుంబంలోని ప్రతీ ఒక్కరూ స్వయంఉపాదిపై దృష్టిపెడితే ఆర్థికంగా కుటుంబాన్ని నలిబెట్టుకోవచ్చని అన్నారు.

మహిళలకు కేవలం కుట్టు మిషన్‌తోపాటు అగరబత్తి, కొవ్వోత్తులు, గ్యాస్‌స్టవ్ మరమత్తు, కంప్యూటర్ శిక్షణ తదితర రంగాలలో అనుభవజ్ఞులతో శిక్షణను ఇస్తున్నట్లు తెలిపారు. మహిళలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాంజీయా గ్రూప్ కో-ఆర్డినేటర్లు, గ్రూప్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కు నిర్వాసితులకు ఎటువంటి పరీక్షలు నిర్వహించకుండా శాశ్వత ఉపాది కల్పించాలి

**- గాజువాక మొదటి ఎమ్మెల్యే చింతలపూడి**



గాజువాక: ఉక్కు పరిశ్రమకోసం భూములను కోల్పోయిన ఉక్కు నిర్వాసితులకు ఎటువంటి పరీక్షలు నిర్వహించ కుండా శాశ్వత ఉపాదిని కల్పించాలని గాజువాక మొదటి ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య ఉక్కు సి.యం.డిని కోరారు. ఈ మేరకు శుక్రవారం ఉక్కు సి.యం.డి మధుసూధన్‌ను సంస్థ పరిపాలన కార్యాలయంలో చింతలపూడి ఆద్వర్యంలో నిర్వాసితులు కలిసి వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సంధర్భంగా గాజువాక మొదటి ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య మాట్లాడుతూ ఉక్కు నిర్మాణంకోసం విలువైన భూములను తీసుకొని, శాశ్వత ఉపాది కల్పిస్తామని నిర్వాసితులకు హామీ ఇచ్చి, ఆర్‌కార్డులను అందజేసి, చివరకు రకరకాలైన పరీక్షలను పెట్టి ఉపాది కల్పించకుండా విశాఖ ఉక్కుయాజమాన్యం నిర్వాసితులకు మొండిచెయ్యి చూపించిందని ఇది అత్యంత దారుణమని అన్నారు. నిర్వాసితుకు ఆన్‌లైన్ ద్వారా పరీక్షలను నిర్వహించడం మంచి పద్దతి కాదని, ఎటువంటి పరీక్షలు నిర్వహించకుండా ఉపాది కల్పించాలని డిమాండ్ చేసారు. స్థానికులకే సింహాభాగం అవకాశం కల్పించాలని, లేని ఎడల నిర్వాసితుల ఆగ్రహానికి ఉక్కు యాజమాన్యం గురికాకతప్పదని, తక్షణమే నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని తెలుపుతూ వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. చింతలపూడి వెంట చింతలపూడి యువసేన అధ్యక్షులు పోలీస్‌నాయుడు, నిర్వాసితుల నాయకుడు టి.త్రినాధ్, , బొడ్డ గోవింద్, బొంతు అప్పారావు, అప్పలరాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## త్రిపుర వామపక్ష ప్రభుత్వానికి అండగా విరాళాలు సేకరణ



అచ్యుతాపురం: త్రిపుర వామపక్ష ప్రభుత్వానికి అండగా ఉండటానికి విరాళాలు సేకరిస్తున్నామని సిపిఎమ్ మండల కన్వీనర్ రొంగలి రాము అన్నారు. విద్యా, వైద్యం, ఉపాది, శాంతి భద్రతలో త్రిపురలో వామపక్ష ప్రభుత్వం స్వచ్ఛమైన పరిపాలన అందిస్తుందని సిపిఎమ్ మండల కన్వీనర్ రొంగలి రాము అన్నారు. శుక్రవారం అచ్యుతాపురంలో ప్రజల పక్షాన నిలబడే త్రిపుర వామపక్ష ప్రభుత్వానికి అండగా ఉండటానికి సిపిఎమ్ మండల కమిటీ విరాళాలు సేకరించింది. ఈ సందర్భంగా రొంగలి రాము మాట్లాడుతూ త్రిపుర ప్రభుత్వం విధ్యలో 95%, ప్రజలందరికీ వైద్యాన్ని అందుబాటులో తెచ్చిందని, ఉపాది హామీ పథకం అమలులో దేశంలో ప్రధమ స్థానంలో నిలిచిందన్నారు. త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో వామపక్ష ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు బిజెపి, ఆర్‌ఎస్ఎస్ మతోన్మాద శక్తులు ఉన్నాయని ఆరోపించారు. కార్పోరేట్ ధన బలంతో ఎన్నికల్లో దిగిన బిజెపిని ఎదుర్కొనేందుకు సిపిఎమ్ ఎన్నికల సంఘీభావ నిధిని ప్రజలు, కార్మికులు విరాళాలు విరివిగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎమ్ జిల్లా కమిటీ సభ్యులు కర్రి అప్పారావు, కొవిరి అప్పలరాజు, మండల నాయకులు కూండ్రపు సోమునాయుడు, రాములమ్మ తదితరులు ఉన్నారు.

## ఘనంగా నూకాంబికా ఆలయ 11వ వ్యవస్థాపక దినోత్సవం



సింధియా: పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ 45వ వార్డు ఏకేసీ కాలనీ గ్రామదేవత శ్రీశ్రీశ్రీ నూకాంభికా అమ్మవారి ఆలయ 11వ వ్యవస్థాపక దినోత్సవం వేడుకులను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామునుంచే అమ్మవారికి ప్రత్యేక పూజాకార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తుల ఆద్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సీనీ నటులు, జీఎన్నార్ ట్రస్టు చైర్మన్, వార్డు వైకాపా అద్యక్షులు గుండపు నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ఏకేసి కాలనీ ఇలవేల్పు అయిన నూకాంభిక అమ్మవారు కోరిన కోర్కెలు తీర్చే తల్లి ప్రసిద్ధి అని అన్నారు. కాలనీలో ఎటువంటి దుష్టశక్తులకు త్రోవలేకుండా కాలనీ వాసులను కంటికి రెప్పలా నూకాంభిక అమ్మవారు కాపాడుతుందని అన్నారు. అతి తక్కు సమయంలో ఆలయం అభివృద్ధి చెందిందని, ఇందుకు కాలనీ వాసుల కృషి, నమ్మకమేనని అన్నారు. రానున్న కొత్త అమావాస్యను పురష్కరించుకొని ఆలయంలో అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేవిధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వారాది అప్పారావు, వై.రాజు, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల దుకాణాలపై విజిలెన్స్ దాడులు



రావులపాలెం : రసాయనాలు వాడి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటాలాడుతున్న పండ్ల దుకాణాలపై శుక్రవారం విజిలెన్స్ దాడులు నిర్వహించారు. వాణిజ్య పరంగా పేరు ప్రఖ్యాతలు గడిస్తున్న రావులపాలెంలో ముందస్తు సమాచారం మేరకు ఫుడ్ సేఫ్టీ అధికారి పాండు రంగారావు, విజిలెన్స్ సిఐ రామమోహనరెడ్డి అరటి దుకాణాలపై దాడి చేసారు. స్థానిక మార్కెట్ యార్డు సమీపంలో గల అరటి దుకాణదారులపై వ్యాపారస్తులు పండ్లను కృత్రిమంగా పండిస్తున్న& సంఘటనపై నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. దుకాణంలో అరటి గెలలను కృత్రిమంగా ముగ్గించేందుకు వాడే రసాయనాలు ఇతోఫాన్, ఇపి50 రసాయాలను స్వాధీనం చేసుకున్నారు. రసాయనాలు వినియోగించే టేకి గోవిందు, అవిడి నాగరాజు, ఆనే వెంకటేశ్వరరావు, జంపన పోతురాజు లను అదుపులోకి తీసుకొని రసాయనాలు వాడిన 326 అరటిగెలలను గుర్తించి ఈ దుశ్చర్యకు పాల్పడుతున్న వ్యక్తులచే తగులబెట్టించారు. ఈ సందర్భముగా ఫుడ్ ఇనస్పెక్టరు పాండు రంగారావు మాట్లాడుతూ ప్రస్తుతం పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు వైద్యుల సలహా మేరకు పండ్లను తీసుకోవడం పరిపాటైందని, ప్రతి ఒక్కరు పండ్లను కొనేముందు వాటిని పరిశీలించి రసాయనాలతో పండించిందిలేనిది పరిశీలించాలన్నారు. సహజంగా తయారైన పండ్ల తీరుతెన్నులు ప్రతి వినియోగదారుడు గుర్తించేందుకు వీలుగా ఉంటాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి కొనుగోలు చేయాలన్నారు. రసాయనాలతో పండించిన పండ్లు తినడం వల్ల వ్యాధి నిరోదక శక్తి కోల్పోయి వివిధ రకాల ప్రాణాంతకమైన వ్యాధులు సంక్రమిస్తాయన్నారు.

అనంతరం దుకాణాలను సిఐ రామ్మోహనరెడ్డి సీజ్‌చేసి నివేదికను జాయింట్ కలెక్టరు పంపి, వారి ఉత్తర్వుల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ దాడుల్లో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంటు సిబ్బంది, ఆర్టీకల్చర్ అధికారి భవిత, రావులపాడు పంచాయితీ కార్యదర్శి నిమ్మకాయల సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## విభజన హామీలను వెంటనే అమలు చేయాలి

**ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి**

రావులపాలెం : రాష్ట్రాభివృద్ధికి పాటుపడతానని, రాష్ట్రానికి రావలసిన విభజన చట్టంలోని హామీలను అమలు చేయకుండా మిత్ర ధర్మానికి తూట్లు పొడుస్తున్న కేంద్ర ప్రభుత్వ పోకడలను నిరసిస్తూ టిడిపి పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలి చేపట్టారు. అష్టకష్టాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విదాలా ఆదుకోవాలి, లేని పక్షంలో ప్రజాభిప్రాయం మేరకు తదుపరి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వారు అన్నారు. కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు మొండిచెయ్యి చూపించడంతో వామపక్షాల బంద్ పిలుపు మేరకు గురువారం అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు, జర్నలిస్టు సంఘాలు ముక్తకంఠంతో నిరసన తెలియజేసారు. 16వ జాతీయ రహదారిపై పార్టీలకతీతంగా విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, రైతులు భారీ ఎత్తున తరలి వచ్చి మానవహారంగా ఏర్పడి కేంద్ర ప్రభుత్వ నిరంకుశ దోరణిని దుయ్యబట్టారు. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కని, ఇచ్చిన ప్యాకేజీని తూచా తప్పకుండా అమలు చేయాలని, ప్రత్యేక ప్యాకేజీకి చట్టబద్దత కల్పించాలని, విశాఖకు రైల్వేజోన్ ప్రకటించాలని ప్లకార్డులు చేతబూని పెద్దఎత్తున నినాదాలు చేసారు. ముందుగా జూనియర్ కళాశాల నుండి ప్రారంభమైన ర్యాలీ స్థానిక కెవిఆర్ జంక్షన్ మీదుగా జయశ్రీ ఆసుపత్రినుండి స్థానిక తహాశీల్దారు కార్యాలయం వరకు సాగింది. తహాశీల్దారు ఆఫీసులో సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్‌కు, సిఐ బొక్కా పెద్దిరాజు, ఎస్సై సిహెచ్ విద్యాసాగర్‌లకు వినతి పత్రాలను అందించారు. వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి నిరసన తెలియజేసారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని అన్నారు. కాంగ్రెస్ చేసిన తప్పును బిజెపి చేయవద్దని ఆంధ్రలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క స్థానం లేదని, ఆంధ్రాకు అన్యాయం చేసి అదే బాటలో బిజెపి పయనించవద్దన్నారు. పిసిసి అధికార ప్రతినిధి ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ విభజన సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, గుత్తుల పట్టాభి రామారావు, సిద్దిరెడ్డి శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాసరావు, పి. బుల్లికొండారెడ్డి, సిపిఎం, సిపిఐ కార్యదర్శులు కర్రి రామిరెడ్డి, శ్యామ్, రామకృష్ణ, ఎమ్‌పిటిసి కొండేపూడి రామకృష్ణ, నెం.1శ్రీను, జర్నలిస్ట్ సంఘ నాయకులు జగతా రాంబాబు, పమ్మి నరేష్, ఇందుకూరి శ్రీనివాసరాజు, దారపురెడ్డి సత్యనారాయణ, బిపిడి దత్తు, ఇరగవరపు వేణు, గోపిశెట్టి రామచంద్రుడు, జాలాది సహదేవుడు, బండారు బాబి, అంబటి కిషోర్, చల్లా ప్రభాకర్, పొనుగుపాటి శ్రీనివాస్, సాధనాల శ్రీనివాస్, ఎస్.ఎఫ్.ఐ. విద్యార్థి సంఘాలు, నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు, వ్యాపార సంఘాలు, కార్మిక సంఘాలు, ప్రతినిధులు గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## ఏపీ భవన్ వద్ద కాంగ్రెస్ నిరసన

సీనియర్ నేతలు జేడీశీలం, సుబ్బరామిరెడ్డి తదితరులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 2 కోట్లతో ఎర్రమట్టిదిబ్బలు పర్యాటక ప్రాంతం అభివృద్ధి పనులు

- భీమిలి నాలుగు లైన్ల రోడ్డు మరియు విశాఖ భోగాపురం నాలుగు లైన్ల రోడ్డును 500 కోట్లతో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విశాఖలో లాసన్స్ బే, రుషికొండ, కాపులుప్పాడ, బీచ్‌లు పర్యాటకులను ఆకర్షిస్తున్నాయన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లాలం భవాని, ఎంపిపి కృష్ణవేణి, టూరిజం శాఖ ఇడి శ్రీనివాసన్, టిఐఓ పూర్ణిమా దేవి పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎందుకిలా?

పాటు తెదేపా సభ్యులతో ఏపీ సమస్యలపై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా విభజన హామీలు, సభలో ఎందుకు నిరసన తెలుపుతున్నామో, ఇతర పరిణామాల గురించి తెదేపా నేతలు అడ్వాణీకి వివరించారు.

అనంతరం అడ్వాణీ వారితో మాట్లాడుతూ ఏపీకి కేంద్రం న్యాయం చేయాల్సి ఉందని అభిప్రాయపడినట్లు సమాచారం. ఒకరినొకరు గౌరవించుకోవాలని, సభా మర్యాదలు కాపాడుకోవాలని అన్నట్లు తెలుస్తోంది. ఏపీ వ్యవహారంపై ఆర్థిక శాఖ మంత్రి అరుణ్‌జైట్లీతోనూ మాట్లాడానని ఎంపీలతో చెప్పారు. ఎందుకిలా ప్రవర్తిస్తున్నారో అర్థం కావట్లేదంటూ ఆయన ఎంపీల వద్ద నిరాశ వ్యక్తపరిచినట్లు సమాచారం. లోక్‌సభలో అరుణ్‌జైట్లీ సమాధానంపై తెదేపా ఎంపీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

## అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం

కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఇక సహించేది లేదని ఆక్షేపించారు. విభజన సమయంలో చేపట్టిన సమైక్య ఆంధ్రప్రదేశ్ ఉద్యమం తరహాలోనే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కేంద్ర బడ్జెట్‌లో ఉద్యోగులకు ఎలాంటి ప్రయోజనాలనూ కల్పించలేదని, అత్యధికంగా పన్ను చెల్లింపుదారులైన ఉద్యోగుల విషయంలోనూ కనికరించలేదని అన్నారు.

## చంద్రబాబుపై నిఘా పెట్టాలి


అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఏపీ ప్రభుత్వం విచ్చలవిడిగా అవినీతి పాల్పడుతూ, ఆ సొమ్ముతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలను కొంటోందని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలపై తప్పుడు కేసులు పెడుతూ వేధిస్తోందన్నారు. రాజ్యసభ ఎన్నికల సమయంలో కొంత మంది ఎమ్మెల్యేలను అరెస్ట్ చేయాలని కుట్ర పన్నుతోందని వెల్లడించారు.

మా పార్టీకి చెందిన 67 మంది ఎమ్మెల్యేల్లో 23 మందిని రూ. 10 నుంచి 20 కోట్లు ఇచ్చి టీడీపీ ప్రభుత్వం కొనుగోలు చేసింది. మిగతా 44 మందిలో కనీసం నలుగుర్ని కొనాలని ప్రయత్నిస్తోంది. ఒక్కో ఎమ్మెల్యేకు రూ. 25 కోట్లు ఆఫర్ చేసినట్టు మా దృష్టికి వచ్చింది. ఈ విషయాన్ని సీఈసీ దృష్టికి తీసుకెళ్లాం. రాజ్యసభ ఎన్నికల సమయంలో పోలింగ్ బూత్‌లను ఉమ్మడి రాజధాని హైదరాబాద్‌లో పెట్టాలని, కేంద్ర బలగాలతో ఎమ్మెల్యేలకు రక్షణ కల్పించాలని కోరాం. తప్పుడు కేసులు పెట్టకుండా చూడాలని, ప్రత్యేక పరిశీలకుడిని నియమించి ఎన్నికలను పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేశాం. గతంలో తెలంగాణలో ఓటుకు కోట్లు కేసులో చంద్రబాబు ఇరుకున్నారు. అలాగే ఏపీ ప్రభుత్వ చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కేంద్రం నిఘా పెట్టాలని కోరామని విజయసాయిరెడ్డి తెలిపారు.

## ప్రగతిపథాన విశాఖ ఉక్కు

అధికారులు నిర్ణీత లక్ష్య సాధన, నిశిత దృష్టితో పని చేయడం కూడా ఇందుకు చక్కటి నిదర్శనమని అన్నారు. స్టీల్ ప్లాంట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 6.3 ఎంటిపిఏ యూనిట్ల ద్వారా ఉత్పత్తి స్థిరీకరణ, పర్యావరణానికి అనుకూలంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి అనేక అభివృద్ధిని సాధించినట్లు తెలియజేశారు. ఈ యూనిట్ల ద్వారా సాధించిన ఉక్కు ఉత్పత్తి 94 శాతం వృద్ధి రేటు నమోదు చేసిందని పేర్కొన్నారు. కార్మిక వర్గం నిరంతర శ్రమశక్తితో పని చేయడంవల్లనే ఈ అభివృద్ధి, రికార్డులు సాధ్యమైనాయని అన్నారు. అధికారుల నిశిత దృష్టి, పర్యవేక్షణతో ఉత్పాదకతలో రికార్డు, శ్రామిక శక్తి, ఉత్పత్తి రంగంలో సంబంధిత నీటి వినియోగం వంటి వాటిలో అత్యంత అంకిత భావం కనబరిచినట్లు తెలిపారు. పారిశ్రామిక చట్టం ప్రకారం ప్లాంటులో తయారైవ ముడి సరుకుతో పాటు బయటకు విసర్జించిన వర్థ పదార్థాలను తిరిగి కొంతమేర వినియోగించడంలో కృతకృత్యులయినట్లు తెలిపారు. అదే విధంగా ఉత్పత్తికోసం అవసరమైన విద్యుత్ పునరుత్పత్తిలో కూడా 123 శాతం వృద్ధిచెందిందని అన్నారు. ప్లాంట్ నుంచి వివిధ రంగాలకు అవసరమైన వివిధ శ్రేణులు (గ్రేడింగ్) సాధించిన ఉత్పత్తిని సైతం సమర్థనీయంగా తయారైందని, అది గణనీయంగా పెరిగి మంచి ఫలితాలు సాధించినట్లు సీఎండీ పేర్కొన్నారు. ఈ రంగంలో 26 శాతం వృద్ధి నమోదైందని చెబుతూ నూతన రాజధాని అమరావతిలో స్టీల్ వినియోగానికి సంబంధించి అమ్మకాలను ప్రోత్సహించేందుకు స్థానికంగా స్టాక్ యార్డ్‌ను నెలకొల్పినట్లు ఆయన పేర్కొన్నారు. విశాఖ ఉక్కు ఒక్క మన రాష్ట్రంలోనే కాకుండా పక్క రాష్ట్రాలకు కూడా వ్యాపింపచేసే విధంగా అభివృద్ధి సాధిస్తున్నామని అన్నారు. ఉక్కు ఫ్యాక్టరీ ఉత్పత్తిలో తయారైన ముడి సరుకునుంచి వచ్చిన వ్యర్థాల ద్వారా తయారైన ఫ్లైయాష్, బిఎఫ్ స్లాగ్ ఆధారంగా సిమెంట్ తయారీ యూనిట్లను నెలకొల్పే విధంగా సిమెంట్ రంగంలో అగ్రగామిగా ఉత్పత్తి సాధించిన సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థతో కూడా ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఒక్కటేమిటి అన్ని రంగాలు, విభాగాలలో మంచి ఫలితాలను కనబరిచిన స్టీల్‌ప్లాంట్ అనేక అవార్డులు గెలుచుకుని ప్రగతి పథాన పయనిస్తున్నట్లు సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ ప్రాజెక్ట్స్ పి. మహాపాత్ర, డైరెక్టర్ కమర్షియల్ ప్రణయ్ రాయ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన వైజాగ్ హాకీ క్రీడాకారుడు



విశాఖపట్నం: విశాఖపట్నంలోని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి పృధ్వీరెడ్డి బట్టు 14 సంవత్సరాలు 55వ జాతీయ రోలర్ మరియు ఇన్‌లైన్ హాకీ ఛాంపియన్‌షిప్ నందు స్వర్ణ పతకం గెలుపొందాడు. పృధ్వీ జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలలో అనేక అవార్డులు, ప్రశంసలు పొందాడు. ఇప్పుడు అతను ప్రపంచ క్రీడా మైదానంలో ఆడనున్నాడు. ఇందుకోసం అతను స్పోర్ట్స్ అధారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు నిర్వహించే ఒక శిబిరంలో శిక్షణ పొందుతాడు. తన క్రీడా ప్రయాణం జిల్లాస్థాయి నుండి రాష్ట్ర స్థాయికి జాతీయ ఛాంపియన్‌షిప్ స్థాయికి, ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయికి సాగటం తన జీవితంపై అత్యంత ప్రభావం చూపిందన్నాడు. ఇది సాధించినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రోలర్ ఇన్‌లైన్ హాకీ జట్టులో భాగస్తుడనైనందుకు గర్విస్తు న్నాను. భారతదేశం తరపున ప్రాతినిధ్యం ఉత్సాహపూరితంగా ఉంది. ఈ స్థాయికి ఎదగటానికి తమ నిరంతర మద్దతు అందించిన గౌరవనీయులైన నా కోచ్‌నకు, నా స్కూలుకు నేను సర్వదా కృతజ్ఞుడను అని అన్నాడు. త్వరలో భారతదేశం తరపున అంతర్జాతీయ టోర్నమెంట్‌లో అతని ఆట చూసేందుకు అతని తల్లిదండ్రులు, అతను చదువుతున్న పాఠశాల ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు.

పృధ్వీ తండ్రి ఈ సందర్భంగా మా అబ్బాయి జాతీయ ఇన్‌లైన్ హాకీ స్కేట్స్ నందు బంగారు పతకం గెలుపొందటం గొప్ప గౌరవం అని అన్నారు. ఈ గొప్ప విజయం ఓక్రిడ్జ్ స్కూలు సభ్యులకి చెందుతుంది. స్కూలు వారు అందించిన మద్దతుకు నా ధన్యవాదాలు. చదువులో కూడా ఇదే ప్రోత్సాహాన్ని ఆశిస్తున్నాను అని అన్నారు.

విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా అది క్రీడలైన లేదా చదువు అయిన ప్రోత్సహిస్తామని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూలు ప్రిన్సిపాల్ బిజూ బేబి చెప్పారు. తమ స్కూలు విద్యార్థుల కలలను గుర్తించి వాటిని సాకారం చేసేందుకు సహకరిస్తుందని అన్నారు. పృధ్వీ జాతీయస్థాయిలో గెలుపొందినందుకు మేము ఎంతో గర్విస్తున్నాము. ఒకరోజు అంతర్జాతీయ టోర్నమెంట్‌లో భారతదేశం తరపున ఆడే అతనిని చూసేందుకు ఎదురుచూస్తున్నామని అన్నారు.

### ఆంధ్రరాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం

# తీవ్రమైన అన్యాయం చేసింది

మాజీ కార్పొరేటర్ సనపల సీతారామాంజనేయులు



నిరసన తెలియజేస్తున్న సనపల సీతారామాంజనేయులు

మాధవధార : ఆంధ్రరాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం చేసిందని మాజీ కార్పొరేటర్ సనపల సీతారామాంజనేయులు అన్నారు. శుక్రవారం 39వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయం అవరణలో కేంద్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు విశాఖపట్నంకి ప్రత్యేక రైల్వే జోన్, ఆంధ్ర రాష్ట్రనికి ప్రత్యేక ప్యాకేజి ఇస్తామని చెప్పి ప్రజలను కేంద్ర ప్రభుత్వం ప్రజలకు మెండి చెయ్యి చూపిందని అన్నారు. అదేవిదంగా కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్ర రాష్ట్రానికి మెండి చూపించిందని అన్నారు. ఈ సందర్భంగా 39వ వార్డు తదితర ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 39వ వార్డు అధ్యక్షులు మూల అప్పారావు, నగర తెలుగు యువత కార్యదర్శి మూల రాము, పేడాడ మధు, ధవళకుమారి, పైడి పుణ్యవతి, బి.శ్యామలరావు, పి.రాజ్యలక్ష్మి, శాంతి, ప్రమిళరావు, పి.మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పల్లెనిద్ర-రచ్చబండ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

వైసీపీ ఇన్‌ఛార్జి అన్నంరెడ్డి



పరవాడ: మండల కేంద్రమైన పరవాడలో గల మరిడిమాంబ ఫంక్షన్‌హాల్‌లో జరగిన వైసీపీ మండల నాయకులు సమావేశానికి ముఖ్య అతిధిగా అన్నంరెడ్డి అధీప్‌రాజ్ హాజరైనారు. అనంతరము ఆయన మాట్లాడుతూ నేడు సాయంత్రము నాలుగు గంటలకు వాడ చీజపురుపల్లిలో జరగబోయే పల్లెనిద్ర-రచ్చబండ కార్యక్రమానికి రాష్ట్ర వైసీపీ నాయకులు, మాజీ మంత్రి బొత్ససత్యనారాయణ హాజరవుతున్నారని తప్పకుండా వైసీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ విధిగా హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పంచాయితీ రాజ్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైల శ్రీనువాసురావు, సర్పంచ్ చుక్క రాము నాయుడు, ఎంపీటీసీ సభ్యులు సిరపురపు అప్పల నాయుడు, కె.సీతారామయ్య, చల్లా కనకారావు, పూర్ణాందశర్మ, ఇల్లపు ప్రసాద్, పైల హరేష్, మండల వైసీపీ యూత్ అధ్యక్షులు పెదిశెట్టిశేఖర్, బండారు రామారావు, పైల అప్పల నాయుడు (జూనియర్), వెన్నెల సన్యాసి రావు, బొద్దపుచిన్నారావు, నరేష్, గెడ్డం ఉమ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రుషికొండ బీచ్ అభివృద్ధి

**- ఆసియాలోనే అత్యున్నత బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్‌ను పొందేందుకు ప్రయత్నాలు**

**- బీమ్స్ క్రింద కేంద్రం ఎంపిక చేసిన 13 బీచ్‌లలో రుషికొండ బీచ్ ఒకటి**

**- 13 బీచ్‌లలో అత్యధిక మొత్తంలో 45 మార్కులు పొందిన బీచ్ రుషికొండ**

**- ఏడాది కాలంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రుషికొండ బీచ్ అభివృద్ధి**

**- జిల్లా కలెక్టర్‌తో చర్చలు జరిపిన కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ ప్రతినిధులు**



విశాఖపట్నం: కేంద్రం అమలుచేస్తున్న బీచ్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ పథకం కింద అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రుషికొండ బీచ్‌ను ప్రపంచ బ్యాంకు నిధులతో అభివృద్ధి చేసేందుకు ఎంపికయ్యింది. కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ ఆధీనంలో పనిచేసే ఇంటిగ్రేటెడ్ కోస్టల్ మేనేజ్‌మెంట్ సొసైటీ ప్రతినిధులు శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను కలిసి ప్రాజెక్టు అమలుకు తీసుకోవల్సిన చర్యలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రుషికొండబీచ్ మేనేజ్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. నోడల్ అధికారిగా జిల్లా పర్యాటకశాఖ అధికారి ఆర్.పూర్ణిమా దేవిని నియమిస్తామన్నారు. ఇంటిగ్రేటెడ్ కోస్టల్ మేనేజ్‌మెంట్ సొసైటీ సైంటిఫిక్ ఆఫీసర్ డా.సైలేష్ దోడియా, డి.శ్రీనివాసన్, ఆర్.పూర్ణిమాదేవి, ఇ.ఇ.లక్ష్మీ నారాయణ, ఇఇ.గంగరాజు, జె.డి.శంకరావు, వుడా డిఎఫ్ఓ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

### సింహాచలం దేవస్థానానికి

## *సీఎస్ఆర్‌లో భాగంగా విశాఖ స్టీల్ ప్లాంటు 11 లక్షల విరాళం*



సింహాచలం : సింహగిరి పై కొలువై ఉన్న శ్రీ వరహాలక్ష్మి నరసింహ స్వామి వారికి విశాఖపట్నం స్టీల్ ప్లాంటు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగం గా భక్తులకు సౌకర్యార్ధం టాయిలెట్స్ గాను 11 లక్షల రూపాయలను స్టీల్ ప్లాంటు డైరెక్టర్ పర్సనల్ కె .సి దాస్ గారు చెక్ ను దేవ స్థానం ఈఓ కె.రాంచంద్రమోహన్‌కి అందజేశారు. సామాజిక బాధ్యతగా కంపెనీ తరుపున అందించామని మునుముందు అనేక మౌలిక సదుపాయాల కల్పనగా మరింత సాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా పి కె మహాపాత్రో (జి ఎం ఎల్ ఏ )జి గాంధీ (డిజిఎం సిస్సార్)జి శ్రీనివాస్ మేనేజర్ పాల్గొన్నారు.

### పెద్ద రుషికొండ పాఠశాలలో

# గీతం ఎన్ఎస్ఎస్ శిబిరం



సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ (జాతాయి సేవాపథకం) యునిట్-10 వలంటీర్ల ఆద్వర్యంలో స్థానిక పెద్ద రుషికొండ ప్రాధిమిక పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక శిభిరాన్ని నిర్వహించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విభాగంలో గీతం ఇంజనీరింగ్ విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గోన్నడం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ విరేశ్వర స్వామి అభినంద నీయమన్నారు. కాగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాఠశాలలోని బాలబాలకలకు ల్యాప్‌టాప్‌ల ద్వారా కంపూటర్ ఆధారిత తరగతులు నిర్వహించారు. పాఠశాలలో విద్యా యెక్కా ప్రాముఖ్యత గురించి, స్వఛ్ఛ భారత్ మరియు ఆరోగ్యం గురించి పాఠశాల విద్యార్ధులకు వివరించారు. పర్యావరణ సంభందమైన నినాదాలను రాశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఈవెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.సురిబాబు నాయిక్, ఎన్ఎస్ఎస్ పోగ్రమ్ ఆఫీసర్ కె.ఎమ్.చిస్టి, అశ్వనీ తదితరులు పాల్గోన్నారు.

### గొర్లివానిపాలెంలో

## మహాశివరాత్రికి విశేష పూజలు జరుపబడును

సబ్బవరం: మండలంలో మేజర్ పంచాయితీలో భాగమైన గొర్లివానిపాలెం గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ ఉమా రామ లింగేశ్వర, శ్రీ లక్ష్మీ సత్యన్నారాయణ, శ్రీ కోదండ సీతారామస్వామివార్ల దేవస్థానంలో 41వ వార్షికోత్సవం పురస్కరించుకుని విశేష పూజలు జరుగునని ఆలయ అనువంశిక ధర్మకరత్ర గొర్లె అచ్చింనాయుడు ఆధ్వర్యంలో ఈనెల 11వేతదీ నుండి 13వతేదీ వరకు పూజలు విశేషంగా జరుగునని ఆలయ కమిటీ వారు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11వతేదీ ఉదయం 9 గంటలకు సంకల్పం, విఘ్నేశ్వరపూజ, 12వతేదీన వేదాపారాయణం, నవగ్రహ పూజ కార్యక్రమాలు, 13వతేదీన భక్తుల గోత్ర నామాలతో మహాశివునికి అభిషేకాలు జరుపబడును. మహాశివరాత్రి రోజు రాత్రి 8.30 గంటల నుండి శ్రీ ఉమారామలింగేశ్వర, శ్రీ లక్ష్మీ సత్యన్నారాయణమూర్తి, శ్రీ కోదండ సీతారామ స్వాముల వారి కల్యాణ మహోత్సవము జరుగు నని తెలిపారు. 14వతేదీ సాయంత్రం 6 గంటల నుండి స్వామి వారికి అన్న సమారాధన జరుగునని వారు తెలిపారు.

# ఆర్గనిక్ వేస్ట్ కన్వెక్టర్ ప్రారంభం



మాధవధార : మాధవధార లోగల లానెమ్స్ గ్రీన్స్ బహుల అంతస్తుల అద్వర్యంలో రూ. 5 లక్షల 20 వేలలో ఆర్గనిక్ వేస్ట్ కన్వెక్టర్‌ను శుక్రవారం జివిఎంసి కమిషన్ హరినారాయణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యనిదిక టెక్నాలజీని ప్రజలు ఉపయోగించఋకోవా3లని సూచించారు. తడిపోడి చెత్తను వేరు చేయ్యగల యంత్రాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. 15 నిమిషాలలో సూమారు 100 కేజిల తడిచెత్తను ఎరువుగా మార్చేస్తుందని తెలిపారు. అదేవిదంగా పోడి చెత్తను జివిఎంసికి అందజేయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ - 4 జోనల్ కమిషనర్ రమణమూర్తి, సిఎంహెచ్ఒ హేమంత్‌కుమార్, ఎఎంహెచ్ఒ మురళీమోహన్, 39వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు, లానెమ్స్ గ్రీన్స్ ప్లాట్స్ అండ్ వానర్స్ అసోషియేసన్ అధ్యక్షులు బిగ్గు, కార్యదర్శి రంజని తదితరులు పాల్గొన్నారు.

# ఎపిలెప్సీ అవగాహన వాక్

విశాఖపట్నం : మైక్యూర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సోమవారం అనగా 12వతేదీ ఉదయం 7 గంటలకు అవగాహనా వాక్ నిర్వహించనున్నారు. ఈ అవగాహన వాక్ ఆర్కె బీచ్‌లో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొన్ని విజయ వంతం చేయాలని, మూర్ఛ రోగాని పూర్తిగా తరిమివేయాలని, ప్రజల్లో అవగాహనా కల్పపించాలని హాస్పిటల్ వారు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

### స్వాతంత్ర్య ఉద్యమంలో తెలుగు పత్రికల భూమిక కీలకం

### వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు

ఏయూ : స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని రగిలిస్తూ ప్రజలను చైతన్యవంతం చేయడంలో తెలుగు పత్రికలు కీలక భూమిక పోషించాయని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం ఉదయం పౌర గ్రంధాలయంలో ఏయూ జర్నలిజం విభాగ బిఓఎస్ చైర్మన్ ఆచార్య పి.బాబి వర్ధన్, సుమన్ కుమార్ కస్తూరిలు సంయుక్తంగా రచించిన 'స్వాతంత్రోద్యమంలో తెలుగు పత్రికలు' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఇటువంటి పుస్తకాలు స్వాతంత్ర్య పోరాటంలో తెలుగు పత్రికల పాత్రను తెలియజేస్తాయన్నారు. తెలుగు పాత్రికేయులు జాతీయ స్థాయిలో స్థానాన్ని సాధించారన్నారు. సామాన్యులను సైతం స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వామిని చేయడంతో తెలుగు పత్రికలు కీలకంగా వ్యవహరించాయన్నారు. బ్రిటీషువారికి భయపడకుండా కథనాలు రచించేవారన్నారు. వాస్తవాలను తెలియజేస్తూ నాటి పత్రికలు నడిచాయన్నారు.పుస్తక రచయిత ఆచార్య పి.బాబి వర్ధన్ మాట్లాడుతూ ఇతర భాషా పత్రికలను ప్రభావితం చేసే దిశగా తెలుగు పత్రికలు నడిచాయన్నారు. అక్షర యుద్ధంతో స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. మహిళలు నడిపిన హిందుసుందరి పత్రిక ప్రత్యేకతను వివరించారు.

# అనకాపల్లి మండలంలో అడ్డులేని జూదం

ప్రేక్షక పాత్ర వహించిన పోలీసులు





అనకాపల్లి : అనకాపల్లి మండల పరిధిలో జూదానికి అడ్డు లేకుండా పోయింది. పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం నిర్వాహకులు అధికార పార్టీ నాయకులు కావడంతో, మాకు అడ్డు చెప్పే వారు ఎవరు అని, ఇష్టానుసారంగా అసాంఘిక కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయి. మండలంలో బవులువాడ, వేటజంగాలపాలెం, గొలగాం పంచాయితీ, యల్లరమ్మ బీసీ కోలనీలో తీర్థాల పేరిట జరుగు జాతరలలో గుళ్లు ఆటలు, కోడి పందాలు, మూడు ముక్కలు ఆటలు, రికార్డింగ్ డ్యాన్సలు, అడ్డులేకుండా, సాగిపోతున్నాయి. జాతర నిర్వాహకులు అధికార పార్టీకి చెందిన కొంతమంది బ్రోకర్లతో ముందుగా పోలీసులతో మిలాకత్ అయి, ఒప్పందం కుదుర్చుకోవడం వల్ల, పోలీసులు పట్టించుకోవడంలేదని, పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అలా కాకుంటే ఇంత బరితెగింపుగా జరుగుతున్న, అక్రమ కార్యకలాపాలపై, పోలీసులు ఎందుకు ఉదాసీనంగా ఉంటారని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతధికారులు అనకాపల్లి రూరల్ మండలంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**అద్దెకు వాహనము**

(1) టెండరు ప్రకటన సంఖ్య. WAT-RSO-TENDER-05-2018, తేది. 05.02.2018

**పని పేరు:** SCMN (సింహాచలం నార్త్) సిబ్బంది లాబీ వద్ద సిబ్బందిని మరియు గార్డును వారి లైను బాక్సులు రవాణా చేయుట కొరకు రెండు సంవత్సరల కాలంనకు ఒక నెంబరు టాటా సుమో లేదా తత్ సమాన వాహనము డ్రైవరుతో పాటు రౌండ్ ది క్లాక్ (24 గంటలు) అద్దెకు సరఫరా చేయుట (9వ వాహనము)

**టెండరు విలువ:** (₹) **8,09,144.19**. బయానా: (₹) **16,190/-**. టెండరు డాక్యుమెంట్ ఖరీదు: (₹) **5,000/-**. పని పూర్తి చేయు కాలం: రెండు సంవత్సరములు.

(2) టెండరు ప్రకటన సంఖ్య. WAT-RSO-TENDER-06-2018, తేది. 05.02.2018

**పని పేరు:** బచేలి వద్ద సిబ్బందిని (CREW) మరియు గార్డును వారి లైను బాక్సులు రవాణా చేయుట కొరకు రెండు సంవత్సరల కాలంనకు ఒక నెంబరు టాటా సుమో లేదా తత్ సమాన వాహనము డ్రైవరుతోపాటు రౌండ్ ది క్లాక్ (24 గంటలు) అద్దెకు సరఫరా చేయుట (1వ వాహనము)

**టెండరు విలువ:** (₹) **11,80,648.04**. బయానా: (₹) **23,620/-**. టెండరు డాక్యుమెంట్ ఖరీదు: (₹) **2,000/-**. పని పూర్తి చేయు కాలం: రెండు సంవత్సరములు.

**టెండర్లు ముగింపు తేది & సమయం:** (అన్ని టెండర్లకు) **15.03.2018**న **1500** గంటలు.


టెండరు డాక్యుమెంట్లు & పూర్తి సమాచారం లభించు వెబ్‌సైట్: **http://www.ireps.gov.in**

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (OP), విశాఖపట్నం

PR-694/I/17-18

# ఓటర్ల జాబితా బాగుంటేనే ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతాయి

**- ఈనెల 11వతేదీన ప్రత్యేక ఓటరు నమోదు, సవరణా కార్యక్రమ - 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తిని ఓటరుగా చేర్చాలి - ఓటర్ల రోల్ పరిశీలకులు ఎస్.ఎస్.రావత్**



విశాఖపట్నం: ప్రత్యేక ఓటరు నమోదు, సవరణా కార్యక్రమంలో ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమిష్టి బాధ్యత తీసుకోవాలని ఓటర్ల జాబితా పరిశీలకులు ఎస్.ఎస్.రావత్ కోరారు. ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం చేపడుతున్న సందర్భంగా ప్రజా ప్రతినిధులు, ఎన్నికల రిటర్నింగు, సహాయ రిటర్నింగు అధికారులతో శుక్రవారం కలెక్టరేట్ నందు సమావేశం నిర్వహించారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా చేర్చాలని చట్టంలో వుందని అన్నారు. ఈనెల 11వతేదీన బూత్ స్థాయి ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని, ఈ కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం గావించి, ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదయ్యేలా చూడాలని, ముఖ్యంగా విద్యాసంస్థల్లో, గిరిజన ప్రాంతాలు, మత్స్యకార వర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ స్పెషల్ రివిజన్ ఆఫ్ ఫోటో ఎలక్టోరల్ రోల్స్ 2018కి సంబంధించి డ్రాఫ్ట్ పబ్లికేషన్‌ను జనవరి 23వతేదీన ఇవ్వడం జరిగిందని, క్లెయిమ్స్ మరియు అబ్జెక్షన్‌లను జనవరి 23 నుండి ఫిబ్రవరి 14వతేదీ వరకు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అన్ని నియోజకవర్గ పరిధిలలో బూత్‌లెవెల్ పొలిటికల్ పార్టీల ఏజెంట్లతో ఫిబ్రవరి 4 మరియు 11వతేదీలలో ప్రత్యేక క్యాంపైన్‌ను నిర్వహించడం జరుగుతుందని, అన్ని రకాల ఫారాలతో బిఎల్‌ఒలు, ఎఇఆర్‌ఓలు అందుబాటులో వుంచామని అన్నారు. మార్చి 5వతేదీన క్లెయిమ్స్ మరియు అబ్జెక్షన్‌లకు సంబంధించి డిస్పోజ్ చేయడం జరుగుతుందని, మార్చి 15వతేదీన డేటా అప్‌డేషన్ పూర్తవుతుందని, మార్చి 22వతేదీన ఫైనల్ రోల్స్‌ను ప్రింట్ చేసి, మార్చి 24వతేదీన తుది ప్రచురణ జరుగుతుందని తెలిపారు. ఓటర్ల జాబితా ఇప్పటికే ప్రజాప్రతినిధులకు సాఫ్ట్ కాపీలను అందజేశామని, 11వతేదీన ప్రజాప్రతినిధులు కూడా భాగస్వాములై శతశాతం ఖచ్చితమైన జాబితాను తయారుచేయడానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు విష్ణుకుమార్‌రాజు, వెలగపూడి రామకృష్ణబాబు, జివియంసి కమిషనర్ హరినారాయణన్, పాడేరు సబ్ కలెక్టర్ డి.కె.బాలాజీ, జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, పలు పార్టీలకు చెందిన ప్రతినిధులు, ఇఆర్‌ఓలు, ఎఇఆర్‌ఓలు హాజరైనారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**సీనియర్ హౌస్ సర్జన్**

**పోస్టు కొరకు వాక్-ఇన్-ఇంటర్వ్యూ**

నెం. E/1/GAZ/Sr. House Surgeon

మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపు పొందిన డివిజనల్ రైల్వే హాస్పిటల్, ఈస్ట్ కోస్ట్ రైల్వే, విశాఖపట్నం నందు మెడిసిన్ రంగంలో సీనియర్ హౌస్ సర్జన్ యొక్క ఒక పోస్టు కొరకు వాక్-ఇన్-ఇంటర్వ్యూ.

**అర్హత:** డాక్టర్లు MBBS ఉత్తీర్ణులై ఉండాలి మరియు ఇండియన్ మెడికల్ కౌన్సిల్ వారి గుర్తింపు పొందిన ఒక హాస్పిటల్ నందు ఒక సంవత్సరం కంపల్సరీ రోటేటింగ్ హౌస్ మ్యాన్‌షిప్ పూర్తి చేసి ఉండాలి.

**వేతనము:** నెలకు రూ. 27,376/- (ఇరవై ఏడు వేల మూడు వందల డెబ్బై ఆరు రుపాయలు మాత్రం) ఆంధ్రా మెడికల్ కాలేజి మొదటి సంవత్సరం పిజి విద్యార్థి స్టయిఫండ్ ప్రకారం మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే కాలానుగుణంగా రివైజ్డ్ ప్రకారం ఉంటుంది.

**నియామకం కాలం:** ఒక (01) సంవత్సరం. మరొక ఒక సంవత్సర కాలంనకు పొడిగించవచ్చును.

**ఇంటర్వ్యూ కాలం:** 27 ఫిబ్రవరి 2018

**ఇంటర్వ్యూ స్థలం:** ఛీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ వారి కార్యాలయం, డివిజనల్ రైల్వే హాస్పిటల్, ఈస్ట్ కోస్ట్ రైల్వే, స్టేషన్ రోడ్, దొండపర్తి, బిగ్ బజార్ ఎదుట, విశాఖపట్నం-530004.

పైన తెలిపిన అర్హతలు కలిగిన ఆసక్తికల అభ్యర్థులు సంబంధిత సర్టిఫికేట్స్, సాదా కాగితంపై బయోడాటా మరియు రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోగ్రాఫ్‌లతో పై ప్రదేశము వద్ద వాక్-ఇన్-ఇంటర్వ్యూకు హాజరుకావలెను. ఇంటర్వ్యూకు హాజరగుటకు TA/DA అనుమతించబడవు.

PR-696/I/17-18 ఛీఫ్ మెడికల్ సూపరింటెండెంట్, వాల్తేరు.

# విజయభాను సంపాదకీయం

## పట్టుబిగించాలి

అమెరికా వంటి దేశమే అఫ్ఘానిస్థాన్, ఇరాక్‌లలో తంటాలు పడుతున్నది. ఈ నేపథ్యంలో మాల్దీవులలో ప్రజాస్వామ్యం నెలకొల్పాలనే సూత్రబద్ధ వైఖరిని భారత్ ప్రదర్శించడం మంచిది. మాల్దీవులలో ఎన్నికలను నిర్వహించి చట్టబద్ధ పాలన సాగించాలని, న్యాయస్థానం స్వయం ప్రతిపత్తిని కాపాడాలని ఐక్యరాజ్యసమితి ద్వారా ఒత్తిడి తేవాలె. మాల్దీవుల ప్రజలతో ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను పెంపొందించుకోవడం దీర్ఘకాలికంగా ఉపయోగకరం. మాల్దీవులలో రాజకీయ పరిణామాలను రాజకీయ విశ్లేషకులు భారత్, చైనా ప్రచ్ఛన్న యుద్ధంగా అభివర్ణిస్తున్నారు. దేశాధ్యక్షుడు యమీన్‌కు చైనా మద్దతు ఉంటే, ప్రతిపక్షానికి భారత్ మద్దతు ఇస్తున్నది. యమీన్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా భారత్ ఐక్యరాజ్యసమితిలో మద్దతు కూడగడుతున్నది. ఈలోగా యమీన్ తమ ప్రభుత్వానికి మద్దతు కోసం తన మంత్రులను దూతలుగా చైనా, పాకిస్థాన్, సౌదీ అరేబియా దేశాలకు పంపిస్తున్నారు. అంతర్జాతీయ రాజకీయాలు ఎట్లా ఉన్నా, హిందు మహా సముద్ర జలాల్లోని, ఆసియాలోనే అతి చిన్నదైన ఈ సుందర దేశం రాజకీయ కల్లోలంలో కొట్టుమిట్టాడటం విషాదకరం. 2013లో దేశాధ్యక్షునిగా అధికారం చేపట్టిన అబ్దుల్లా యమీన్ క్రమంగా నిరంకుశ అధికారాలు చలాయించడం మొదలుపెట్టాడు. సైన్యంపై పట్టుసాధించి, రాజకీయ ప్రత్యర్థులను అణచివేస్తున్నారు. ఇటీవల సుప్రీంకోర్టు దేశాధ్యక్షుడి అభిమతానికి వ్యతిరేకంగా తీర్పు ఇవ్వడంతో సంక్షోభం మొదలైంది. ప్రభుత్వ నిర్బంధంలో ఉన్న తొమ్మిది మంది అసమ్మతివాదులను విడుదల చేయాలని, అధికార పార్టీని వీడిన పన్నెండు మంది ప్రజాప్రతినిధుల సభ్యత్వాన్ని పునరుద్ధరించాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఈ పన్నెండు మంది మళ్ళా చట్టసభలో ప్రవేశిస్తే, అధికార పార్టీ మెజారిటీ కోల్పోతుంది. సుప్రీంకోర్టు తీర్పును ఆమోదించని దేశాధ్యక్షుడు యమీన్ దేశంలో పదిహేను రోజుల పాటు ఎమెర్జెన్సీ విధించారు. ఇద్దరు న్యాయమూర్తులను అరెస్టు చేయించారు. న్యాయస్థానం చుట్టూరా బలగాలను మోహరించి, మిగతా న్యాయమూర్తులకు చుక్కలు చూపించారు. దీంతో మిగిలిన న్యాయమూర్తులు సమావేశమై గతంలో ఇచ్చిన తీర్పును వెనుక్కు తీసుకున్నారు. దేశాధ్యక్షుడు యమీన్ చెప్పిందే తీర్పుగా మారిపోయింది. భారత్‌కు మాల్దీవులలో ఎంతోకాలంగా పట్టు ఉన్నది. మాల్దీవులలో గయూం అధ్యక్షుడిగా ఉన్నప్పుడు 1988లో చిన్న తిరుగుబాటు తలెత్తింది. వెంటనే భారత నౌకాదళం రంగంలోకి దిగి తిరుగుబాటును అణచివేసి గయూం ప్రభుత్వాన్ని కాపాడింది. భారత్ తెరవెనుక ఉండి తిరుగుబాటును నిర్వహించి, బహిరంగంగా గయూంను కాపాడిందనీ, ఈ విధంగా ఈ ప్రాంతం లో తన అధికారాన్ని చాటుకున్నదని ఒక అభిప్రాయం ఉన్నది. ఏది నిజమైనా మాల్దీవుల ప్రజలతో భారత్‌కు చారిత్రక, సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలు ఎంతోకాలంగా ఉన్నమాట నిజం. మాల్దీవులు సముద్ర మట్టానికి చాలా తక్కువ ఎత్తులో ఉంటుంది. 2004 డిసెంబర్‌లో సునామీ రావడంతో దేశం నీళ్ళతో నిండిపోయింది. భారత్ విమానాలు, హెలికాప్టర్లతో ఆహార పదార్థాలను సరఫరా చేసింది. 12 వందల దీవుల సముదాయం అయినప్పటికీ, ఈ దేశ విస్తీర్ణం 115 చదరపు మైళ్ళు మాత్రమే. జనాభా నాలుగు లక్షల పై చిలుకు. భవిష్యత్తులో సముద్ర మట్టం పెరిగిపోయి, ఈ దీవుల ఉనికి కే ప్రమాదం వస్తే ఆదుకునేది భారత్ అనే అభిప్రాయం ఉంది. కానీ 2013లో యమీన్ దేశాధ్యక్షుడు అయిన తరువాత చైనాకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాడు. చైనాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకొని, బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్టులో చేరుతామని ప్రకటించారు. దీంతో భారత్ మాల్దీవులలో శ్రీలంక ప్రయోగం ప్రారంభించింది. గతంలో శ్రీలంకలో రాజపక్సే నిరంకుశ విధానాలను అనుసరిస్తూ, విదేశాంగ విధానంలో చైనాకు అనుకూలంగా మారారు. శ్రీలంకలో ప్రతిపక్షాలన్నీ ఏకాతాటిపైకి వచ్చి, రాజపక్సేను ఓడించడం వెనుక భారత్ హస్తం ఉందనే వార్తలు వచ్చాయి. మాల్దీవులలో కూడా నియంతగా మారిన యమీన్‌ను గద్దె దింపడానికి భారత్ పావులు కదుపుతున్నద నే అభిప్రాయం ఉన్నది. పాకిస్థాన్‌లోని గ్వదర్ రేవును చైనా నిర్మిస్తుంటే, ఇరాన్‌లోని చబహర్ రేవు విస్తరణను భారత్ చేపట్టింది. ఇదే విధంగా ఆఫ్రికాలోని డిజిబౌటిలో చైనా నౌకా స్థావరాన్ని నెలకొల్పింది. భారత్ హిందు మహా సముద్రంలోని సీషెల్స్ అనే చిన్న దేశంలోని అసంప్షన్ అనే దీవిని లీజుకు తీసుకొని నావికా స్థావరం నిర్మిస్తున్నది. అటు మాల్దీవులు, ఇటు సీషెల్స్ చేతిలో ఉంటే సముద్ర మార్గాలపై పట్టు ఉంటుంది. ఈ నేపథ్యంలో చైనా మాల్దీవులపై పట్టు బిగించింది.

# ఎస్సీల సంక్షేమానికే టీడీపీ కృషి

### స్థానిక ఎమ్మెల్యే బండారు



పరవాడ : పరవాడ మండలం పెదముషిడివాడ పంచాయితీలో ఎస్‌సి కాలనీలో చంద్రన్న ముందడుగు, దళిత తేజం-తెలుగుదేశం కార్యక్రమాన్ని శుక్రవారము పెందుర్తి శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి ప్రారంభించారు. అనంతరము అయన మాట్లాడుతూ ఎస్సీల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఎస్సీల సంక్షేమం కోసం రాష్ట్రపభుత్వము అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని, లబ్ధిదారులైన ప్రతిఒక్కరు ఈపధకాలను సద్వినియోగము పరుచుకోవాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వము ఎల్లప్పుడు రుణాలు, ఉపాధి అవకాశాలు మెరగుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుచ్చ విజయకుమార్, ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, జెడ్పీటీసీ పైల జగన్నాదరావు, టీడీపీ పెందుర్తి ఇన్‌ఛార్జ్ బండారు అప్పలనాయుడు, జిల్లాకార్యనిర్వహక కార్యదర్శి రౌతుశ్రీనువాసు, వైస్ ఎంపిపి చింతకాయల ముత్యాలు సుజాత, మండల ప్రధాన కార్యదర్శి పైలరామచంద్రరావు, పెదముషిడివాడ ఎంపిటిసి సాలాపుఅమ్మాజి, కొమటి బుజ్జి, మండలపార్టీ అధ్యక్షులు బొండా సన్నిదేముడు, కొమటి వెంకటరమణ మరియు అధిక సంఖ్యలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న హుండీ ఆదాయం రూ.57 లక్షల 25 వేల 293లు



సింహాచలం : శ్రీ సింహాద్రి అప్పన్నకి భక్తులు వివిధ కానుకల రూపంలో 18 రోజులకు భక్తులు సమర్పించిన నగదు రూపంలో రూ.57 లక్షల 25 వేల 293లు. బంగారం రూపంలో 51 గ్రామ్ 250 మిల్లీస్, వెండి రూపంలో 4.570.000, కొండ దిగువున గల పైడితల్లి అమ్మవారి హుండీ ఆదాయం 1,21,669 రూపాయలు. అలాగే బక్తులు సమర్పిం చిన 164 యూ ఎస్ డాలర్స్, కతర్ రియాధ్స్ 80, సౌదీ రియాద్స్ 10, యూఏఈ ధరమ్స్ 30, సింగపూర్ డాలర్లు 5 వివిద దేశాల కరెన్సీ రూపంలో స్వామికి సమర్పించారు.

ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం దేవస్థానం ఈఓ కె.రామ చంద్రమోహన్ పర్యవేక్షణలో జరిగినది ఈ కార్యక్రమంలో ఆలయ ఏ ఈ ఓ అరె వి ఎస్ ప్రసాద్ ,ఏ ఈ ఓ వై శ్రీనివసరావు, పి అర్ ఓ జైముని, డిఈ మల్లేశ్వరరావు, ఏ ఈ రాంబాబు మరియు దేవస్థానం సిబ్బంది మరియు స్వచ్చంధ సేవకులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో టీడీపీ పార్లమెంట్ సభ్యులకు ఆందోళనకు సంఘీభావం



భీమునిపట్నం : రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు ఆంధ్ర ప్రదేశ్ విభజన చట్టంలోని హామీలు అమలు కోసం పార్లమెంట్ లో టిడిపి పార్లమెంట్ సభ్యులు చేస్తున్న ఆందోళన కార్యక్రమానికి సంఘీభావంగా స్థానిక క్యాంపు కార్యాల యంలో గంటా ప్రతినిధి సి.హెచ్. విజయ్‌బాబు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా, విశాఖ లో రైల్వే జోన్ ఏర్పాటు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం తదితర అంశాలపై ఇచ్చిన హామీలను వెంటనే అమలుపర్చాలనీ టీడీపీ పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్ లో ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నందుకు మద్దతు గా ఈ సంఘీభావం తెలపడానికి ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతేకాదు ఎమ్మెల్సీ సోమువీర్రాజు టీడీపీ పై చేసిన వాఖ్యలకు సోమువీర్రాజు నీ మాటలు మతి బ్రమించి వాగుతున్నట్లుగా ఉందనీ ఆన్నారు. ఇంకా ఈ సమావేశంలో భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటా నూకరాజు, నాయకులు గాడు సన్యాసినాయుడు, కాసరపునాగరాజు, చురకల రమణ, కనకల అప్పల నాయుడు, డెక్కన్ శ్రీను, చోడిపిల్లి సాయి జి.పోలిరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కశింకోట గౌరీపరమేశ్వరుల సంబరం



ముస్తాబయిన ఆలయం

అనకాపల్లి : కశింకోట గవరపేట శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవం శనివారం ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయని, ఉత్సవ కమిటీ సభ్యులు వేగి గోపీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం గౌరీపరమేశ్వరులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించ బడు నని తెలిపారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పురవీధులను విద్యుద్దీ పాలంకరణ చేశారు. కార్యక్రమంలో తోడపెద్దు సేవ, సాంఘిక నాటకాలు, తప్పెడగుళ్ళు, బాణాసంచాలు కార్యక్రమాలు జరుగుతా యన్నారు. మెయిన్‌రోడ్డు వద్ద డ్యాన్స్ హంగామా, పూర్ల వీధి వద్ద చింతామణి నాటకం, ఎన్టీఆర్ కళామందిర్, సంత బయలు పబ్లిక్ స్టేజ్ వద్ద జయహో గౌరీ డ్యాన్స్ హంగామా, హైస్కూలు వద్ద కాండ్రేగుల శంకరరావు ఇంటి వద్ద ప్రేమకుమార్ ఆర్ట్స్, మామా ఏకొపెగ్‌లా డ్యాన్స్‌షో, పెదబడారు వద్ద బుర్రకథ తదితర కార్యక్రమలు ఏర్పాటు చేశామని గోపీకృష్ణ తెలిపారు.

## కవి సమయం

### స్నేహం అంటే...

కుల మతాలకు అతీతమై
మనస్సులలో మమేకమై
మాధుర్య సుగంధాలను
విరాజిల్లే పరిమళపుష్పం ..'స్నేహం'

తన పర బేధాలను,
పెద్దా చిన్న తారతమ్యాలను
దరిచేరనివ్వని...
మానవుని మానస పుత్రిక ...'స్నేహం'

దాపరికాలకు తావులేని
స్వచ్ఛతకు మారుపేరై
నా అన్న వారు లేని సమయాన
నే నున్నానన్న బరోసా ...'స్నేహం'

ఆది అంతంలేని
అపురూప జ్ఞాపకం
ఆచంద్రార్కం మానవుని మనస్సులో
చిగురించే అనుభూతి ...'స్నేహం'

కాలం కొలవలేని
ఎన్నో వసంతాలను చూసి
భవిష్యత్తులో మరెన్నో వసంతాలను
వీక్షించే వెన్నల మాధుర్యం ...'స్నేహం'


హద్దులు ఎల్లలు ఎరుగనిది
విశ్వశాంతికై జనియించిన ఏకైక మూలకం ...'స్నేహం'

కవిత రచన
ఆర్.శంకర్
సెల్ నెం: 9849213779

## పంచాంగం

మాసం : మాఘ; తిథి: దశమి సా.4.20; జ్యేష్ఠ రా.9.29; తె.వ.6.18ల | శనివారం 10-02-2018

**మేషం** :( ఆత్మీయులకు విలువైన కాను కలు అందజేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. **వృషభం** :బంధు మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ శ్రీమతి సలహా పాటించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. **మిథునం** : ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ రంగాల వారికి ఖాతాదారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. **కర్కాటకం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధికమవుతాయి. **సింహం** :ఆత్మీయుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చిపుచ్చుకుంటారు. నూతన వ్యాపారాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. ఖర్చులు అధికం అయినా ప్రయోజనకంగా ఉంటాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. **కన్య** : వ్యాపారాల్లో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. నిరుద్యోగులు ఇంటర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగుతుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందులెదుర్కొంటారు. **తుల** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు చక్కగా పరిష్కరిస్తారు. ప్రముఖుల కలయిక ఆశించిన ప్రయోజనం ఉంటుంది. నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం. **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సాహం, సన్నిహితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోనవుతారు. **ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోపకరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘటనలు జరుగుతాయి. **మకరం** : మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. **కుంభం** :కుటుంబీకులతో కలిసి నూతన ప్రదేశాలను సందర్శిస్తారు. **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పకపోవచ్చు. ప్రచార సాధ నాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ఫలితాలనిస్తాయి. విహార స్థలాలు, దేవాలయాలను సందర్శిస్తారు.



# రసరమ్యం...రాఘవేంద్ర చరితం

## సంకీర్తన

శ్రీరాఘవేంద్రులు జ్ఞాన సంపన్నుడు, సిద్ధ పురుషుడు. పిలిస్తే పలికే ప్రత్యక్ష దైవం. మంత్రాలయంలోని బృందావన సన్నిధానంలో భక్తులు పొందే శాంతి సంతృప్తుల మాటల కందనివి. అలజడి, అశాంతి, ఆందోళనలతో నిండిన నేటి కుహనా నాగరిక సమాజానికి అటువంటి సత్పురుషుల సాహిత్యం, సాన్నిహిత్యం, సాన్నిధ్యం ఎంతో అవసరం. అది నిరంతరం వెలిగే అఖండ జ్యోతి. ఈ చిన్న శ్లోకం శ్రీ రాఘవేంద్రుల వ్యక్తిత్వాన్ని దైవత్వాన్ని శక్తిమత్వాన్ని సూచిస్తుంది.

**ఆరాధ్యదైవం**

మధ్వ సాంప్రదాయంలో ఆధ్యాత్మికంగా అత్యున్నత స్థాయికి చెందిన యతివరేణ్యుడు శ్రీ రాఘవేంద్రస్వామి. నిత్య సత్య చైతన్యమూర్తి. భౌతికంగా కనిపించకపోయనా తన దివ్య మహిమలతో, లీలలతో ఆశ్రీత భక్తకోటికి దయామయుడుగా ఆపద్బాంధవుడుగా, రక్షకుడుగా ఆరాధ్య దైవమైనాడు. శ్రీ రాఘవేంద్రస్వామి పీఠాధిపత్యం వహించిన తర్వాత అంతవరకు సమతీంద్ర మఠంగా ఉన్నది రాయ మఠంగా మార్పుచెందింది. గత జన్మలలో దేవతాగణంలో శంకువరుణుడనీ, తదుపరి భక్తపహ్లాదుడనీ, ఇటీవలి కాలంలో వ్యాసరాయలనీ శ్రీ రాఘవేంద్రుని గురించి మధ్వ సంప్రదాయం విశ్వాస పూర్వకంగా భావిస్తుంది. దానిని కర్నాటక హరిదాస సంప్రదాయం కూడా సమర్థిస్తుంది.మధ్వ గురుపరంలో శ్రీరాఘవేంద్రులది విశిష్టస్థానం. జీవసమాధి చెంది మూడువందల ఏళ్లు దాటినప్పటికీ ఆయన శక్తి ప్రభావం నిత్య నూతనంగా వర్ధిల్లుతున్నదనడానికి నిరంతరాయంగా భక్తి ప్రపత్తులతో బృందావన దర్శనానికి వస్తున్న అపార జన సందోహమే సాక్ష్యం.పేదరికంతో మగ్గిన స్వామి శ్రీ రాఘవేంద్రస్వామి 1571లో కాంచీపురం సమీపం లోని భువనగిరిలో నిరుపేద కుటుంబంలో పవిత్రవర్తనులైన తిమ్మన్నభట్టు, గోపికాంబ దంపతులకు జన్మించాడు. తల్లిదండ్రులుపెట్టిన పేరు వెంకట నాధుడు. వీరి తాతగారు శ్రీకృష్ణదేవరాయల ఆస్థాన వైణికుడిగా వుండేవారు. వెంకటనాథుడి బాల్యంలోనే తల్లిదండ్రులు గతించారు. బావగారైన లక్ష్మీనారాయణ చేరదీశాడు. బావగారి పెంపకంలోనే వెంకటనాథుడు సర్వశాస్త్ర పారంగతుడయ్యాడు. యుక్తవయసు రాగానే సరస్వతి అనే కన్యతో వివాహమైంది. ఓ పిల్లవాడు కూడా పుట్టాడు. కాని వెంకటనాధునికి దరిద్రం దావాలనంలా చుట్టుముట్టింది. ఆదుకునేవారెవరు లేరు. నిస్సహాయ స్థితిలో వెంకటనాథుడు భార్యాబిడ్డలతో కలిసి కుంభకోణం చేరుకున్నాడు. అనూహ్యంగా అక్కడ తాత్కాలికంగా బసచేసిన సుధీంద్ర తీర్థులవారి ఆశ్రయం లభించింది.

సుధీంద్రుడు కొత్త శిష్యుడైన వెంకట నాధుని ఎంతో ప్రేమగా ఆదరించాడు. శిష్యుని అసమాన్య ప్రజ్ఞాపాటవాలకు ఆశ్చర్యపోయాడు. అతని మేథాశక్తిని, శాస్త్ర జ్ఞాన ప్రావీణ్యాన్ని అభినందిం చకుండా ఉండలేకపోయాడు. జ్ఞాన వరిష్టుడైన వెంకటనాథుని వినయ విధేయతలు చిత్తశుద్ధీ గురువైన సుధీంద్ర యతీంద్రులను బాగా ఆకర్షించాయి.వయోభారంతో వున్న సుధీంద్రులు శిష్యుడైన వెంకటనాథుని ఒకరోజు చేరపిలిచి వెంకట నాథా! నేను వృద్ధాప్యంలో ఉన్నాను. ఈ శరీరం నేడోరేపో అన్నట్టుగా ఉంది. రామచంద్రమూర్తి ఆరాధన నిరంతరాయంగా కొనాగించేందుకు నా తర్వాత ఈ పీఠాధిపత్యం నీవు వహించాలి అని తన మనసులోని కోరికను బయటపెట్టాడు. తకు భార్యాబిడ్డలున్నారని కుటుంబ పోషణ చేసి వారిని సుఖపెట్టడం తన బాధ్యత అని తన అశక్తతను వెల్లడించాడు వెంకటనాథుడు. గురువుగారి కోరికను తీర్చలేకపోతున్నందుకు వ్యాకులపడుతూ ఇంటికి చేరుకున్నాడు. భార్యకేమీ చెప్పలేదు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# గిరిజనులకు తరచూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తాం

## నర్సీపట్నం ఏఎస్పీ ఆరీఫ్ హఫీజ్



కొయ్యూరు : గిరిజనులకు తరచూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని నర్సీపట్నం ఏఎస్పీ ఆరీఫ్ హఫీజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని యు.చీడిపాలెం పంచాయతీ పలకజీడిలో కొయ్యూరు, ఎం పోలీసుల ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. శుక్రవారం సంత కావడంతో మెడికల్ క్యాంపుకు సుమారు 60 మంది గిరిజులు వచ్చి ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకొని మందులు తీసుకున్నారు. విశాఖపట్నంలోని ఎన్ఆర్ఐ వైద్యులు కె.రామ్‌ప్రసాద్, సర్జన్ డి.రాజేష్, డాక్టర్ ఎస్.నాగేంద్ర, డాక్టర్ రామలక్ష్మిలు తమ సేవలను అందించారు. వచ్చిన గిరిజనులకు మధ్యాహ్నం ఉచితంగా భోజనాలు అందించారు. పలకజీడిలోని యువతకు వాలీబాల్ పోటీలు నిర్వహించి ఉచితంగా స్పోర్ట్స్ దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వైద్య శిబిరం నిర్వహించామన్నారు. రానున్న రోజుల్లో మరెన్ని మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి గిరిజులకు వైద్యం అందిస్తామన్నారు. యువతకు డ్రైవింగ్‌లో శిక్షణ ఇచ్చి అనంతరం వారి ఉపాధి కోసం కృషి చేస్తామన్నారు. ఏజెన్సీలో క్రైం రేటు తగ్గిందన్నారు. దాంతో పాటు మావోయిజం తగ్గుతూ వస్తుందన్నారు. శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయన్నారు. అలాగే ఏజెన్సీలో గంజాయి రవాణా జరుగుతున్న మార్గాలు అన్వేషించి ఆ రహదారులపై నిఘా పెడతామన్నారు. గంజాయి పంటలను ధ్వంసం చేస్తున్నామని, దీనిపై పోలీసులు కృషి ఎంతో ఉందన్నారు. రద్దీగా ఉన్న ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికి యలమంచిలి, నక్కపల్లిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. మంపలో కొత్తగా పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి స్థలం గుర్తించినట్లు తెలిపారు. గిరిజనులకు కాఫీ ప్లాంటేషన్ అభివృద్ధి కొరకు ఐటిడిఏ పిఒతో మాట్లాడతామన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు సిఐ ఉదయ్‌కుమార్, మంప, కొయ్యూరు, కేడిపేట ఎస్సైలు శ్రీనివాసరావు, రుక్మంధరరావు, రమేష్‌లతో పాటు యు.చీడిపాలెం వైద్యాధికారి కూడా పాల్గన్నారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గబ్బాడ పోతురాజుబాబు పండుగ



నర్సీపట్నం : నర్సీపట్నం మండలం గబ్బాడ పోతురాజుపండుగ ఘనంగా నిర్వహించారు. ఈ పండుగకు రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు హాజరయ్యారు.

పండుగ సందర్భంగా గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, గబ్బాడ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెరువు పూడిక తీతకు ఎమ్మెల్యే శంకుస్థాపన

వేపాడ : వేపాడ మండలానికి చెందిన తోము చెరువు పూడిక తీత పనులకు శుక్రవారం స్థానిక శానస సభ్యురాలు కోళ్ల లలితకుమారి శంకుస్థాన చేశారు. నీరు చెట్టు కార్యక్రమంలో భాగంగా పూడిక తీత పనులకు 9 లక్షల 80వేల రూపాయలు మంజూరయినాయని ఈపనులు పూర్తయితే చరువు క్రింద ఆయకట్టు వ్యవసాయదారులకు 321 ఎకరాల పంట భూములకు ప్రయోజనం కలుగుతుందని ఈ పనులు జరుగుతున్న సమయంలో ఆయకట్టు రైతులంతా సహకరించి మంచి ప్రయోజనాలు పొందాలని మీ అందర్ని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో దాసరి లక్ష్మి, మండల టిడిపి అధ్యక్షుడు శానాపతి తాతారావు, మండల టిడిపి మహిల అధ్యక్షులు గుమ్మడి భారతి, సింగరాయి, ఎంపిటిసి నిరుజోగి ఈశ్వరమ్మ టిడిపి నాయకులు జాగారపు రామునాయుడు, బంగారు నాయుడు, జి.కృష్ణ, పలువురు మండల టిడిపి నాయకులు ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని కేంద్రంలో తాకట్టు పెట్టారు



విజయనగరం : రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని కేంద్ర ప్రభుత్వానికి తాకట్టుపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని, కేంద్రమంత్రిగా ఉంటూ రాష్ట్ర, జిల్లా ప్రజల సమస్యలు పట్టించుకోని అశోక్ గజపతిరాజును వై.యస్సార్.కాంగ్రెస్ పార్టీ నిలదీస్తుందని జిల్లా వై.సి.పి. రాజకీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చినశ్రీను) హెచ్చరించారు. శుక్రవారం స్థానిక సత్యాకార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్‌కి చేసిన అన్యాయంపైబంద్‌కు ప్రజలు సంపూర్ణమద్దతు తెలిపినందుకు జిల్లా ప్రజలుకి ఆయన ధన్యవాదములు తెలిపారు. అధికార పార్టీ ఎంపీలు, స్వంత పనులు, కాంట్రాక్టులు కోసమే తమ పదవులు వెలగ బెడుతున్నారు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టించు కోలేదని శ్రీనివాసరావు పేర్కొన్నారు. పదేళ్ల వరకు హైదరాబాదులో ఉండొచ్చని, విభజన చట్టంలో అవకాశమిస్తే ఓటుకి నోటు కేసుకి భయపడి ముఖ్యమంత్రి అమరావతికి వచ్చేశారని ఆయన అన్నారు. అమరావతిలో తాత్కాలిక భవనాలు నిర్మించి ప్రజాధనం దుర్వినియోగం చేశారన్నారు. 2017లో చంద్రబాబునాయుడు ప్రధానమంత్రితో రాజధానికి శంఖుస్థాపన పెడితే, రాష్ట్ర ప్రజల ఆకాంక్షయైన ప్రత్యేక హోదా కోసం ఆరోజు వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి దీక్షలు చేసి ఈ రాష్ట్రం పట్ల ఆయనకు గల నిభద్ధతను తెలిపారని శ్రీనివాసరావు పేర్కొన్నారు.


బంద్ విషయంలో మంత్రులు అచ్చెన్నాయుడు, నక్కా ఆనందబాబులు బంద్‌పై పునరాలోచన చేయాలని కోరడం అధికారపార్టీ ప్రజల పక్షం కాదని తేట తెల్లమయ్యిందని ఆయన అన్నారు. అసలు కేంద్రప్రభుత్వం పెట్టిన మొదటి బడ్జెట్‌లోనే అధికార పార్టీ ఎంపీలు విభజన హక్కులుపై ప్రభుత్వాన్ని నిలదీసి ఉంటే ఈనాడు ఈ పిరిస్థితి వచ్చేదికాదని అంటూ, ముఖ్యమంత్రికి ప్రత్యేక ప్యాకేజీ మీదే దృష్టిపెట్టి ఆర్జనకోసం ఆశపడ్డారని శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. కేంద్రమంత్రిగా సుజనా చౌదరి విభజన హక్కులు కోసం పార్లమెంటులో మాట్లాడితే జిల్లాకు చెందిన కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు ఎందుకు మాట్లాడ లేదని ఆయన ప్రశ్నించారు. ప్రధాన మంత్రితో అశోక్‌కి ఏమైనా లాలూచీ ఉందా అని శ్రీనివాసరావు నిలదీశారు. కేంద్రప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ముందే సంభంధిత పత్రాలు కేబినెట్ మంత్రులకు అంద జేస్తుందని అటువంటప్పుడు బడ్జెట్‌లో రాష్ట్రానికి ఇంత అన్యాయం జరిగినపుడు అశోక్‌గజపతి ఎందుకు స్పందించ లేదని ఆయన అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదాకోసం వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి అలుపెరగని పోరాటం చేస్తూ అన్ని జిల్లాలలో యువభేరీలు నిర్వహించి డిల్లీలో ధర్నాలు చేస్తే చంద్రబాబునాయుడు అవినీతి, ఆశతో హోదావద్దు , ప్యాకేజీ ముద్దు అని అన్నందున రాష్ట్రానికి ఇంత అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2019 ఎన్నికలలో తెలుగుదేశానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని, కేంద్రప్రభుత్వాన్ని, కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజుని ప్రజలు నిలదీస్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిసిసిబి ఉపాధ్యక్షులు చనమల్ల వెంకటరమణ, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కె.వి.సూర్యనారాయణరాజు, పార్టీ జిల్లానాయకులు పిళ్ళా విజయకుమార్, అంబళ్ల శ్రీరాములునాయుడు, కనకల రఘురామారావు, రేగాన శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# వారం రోజులుగా అంతయాత్రమే పనిచేస్తున్న ఎటిఎం

వేపాడ : మండల కేంద్రంలో గల ఎటిఎం కేంద్రం నేటికి వారం రోజులుగా అంతంత మాత్రంగా పనిచేయడం వలన అవసర నిమిత్తం డబ్బులు కోసం వచ్చిన ముఖ్యంగా మద్యతరగతికి చెందిన ప్రజల అవస్తలు వర్ణనాతీతంగా ఉంది. దీనిపై సంబంధిత అధికారులను వివరణ కోరగా ఇందులో మా ప్రమేయం లేదంటూ సమాదానం ఇస్తున్నారు. అసలు ప్రజల కష్టాలు ప్రభుత్వపరంగా ప్రజల సొమ్ముతో జీతాలు పొందుతూ ప్రజల అవసరాలు గురించి ఆలోచించారా అధికారులకు జీతాలు, సకాలంలో రాకపోతేనే ప్రభుత్వంపై రాదాంతం చేస్తారు.

ప్రజల పడుతున్న ఇబ్బందులు గుర్చి సంబంధిత అధికారులకు తెలియపరిచి ప్రజలు ఇబ్బందులు పరిష్కారం కొరకు మానవతా దృక్పదంతోనైనా ఆరోచిస్తారేమో వేచిచూద్దాం.

# అనారోగ్యంతో పాత్రికేయుడు మృతి



గొలుగొండ : మండలంలో కొత్తజోగుంపేటకు చెందిన నేటి మనదేశమ్ పత్రిక పాత్రికేయునిగా పని చేస్తున్న రాయపురెడ్డి సీతారాం అనారోగ్యంతో శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయనకు పచ్చకామెర్లు రావడంతో గత 10 రోజులుగా విశాఖ కేజిహెచ్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. పలువురు ప్రజాప్రతినిధులు, పాత్రికేయ యూనియన్ నాయకులు, మండల విలేకర్లు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

# దొంగ అరెస్టు



నర్సీపట్నం : నర్సీపట్నంలో జరిగిన పలు దొంగతనాలకు సంబంధించి ప్రధాన నిందితుడు ఎట్టకేలకు పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు టౌన్ సిఐ సింహాద్రినాయుడు వారిని మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నర్సీపట్నం బిసి కాలనీకి చెందిన ఎత్తుల మణికంఠ(20) మూడు కేసులకు సంబంధించిన ప్రధాన నిందితుడు. ఈ మేరకు ఈయన్ను అరెస్టు చేసి ఆయన వద్ద నుండి బంగారం, నగదు రికవరీ చేసినట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అప్పన్న ఉన్నారు.

# వ్యవసాయ ఆధునిక పరిజ్ఞానంపై శిక్షణ



నర్సీపట్నం : మండలంలోని ధర్మసాగరం, అప్పన్నదొరపాలెం గ్రామాల్లో ఎంపిపి సుకల రమణమ్మ ఆధ్వర్యంలో వ్యవసాయ ఆధునిక పరిజ్ఞానంపై రైతులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణలో అనకాపల్లి రైతు శిక్షణా కేంద్రం ఏడిఏలు బివి.పద్మశోభ, వసంతకుమారి, పద్మజ ఎరువుల యాజమాన్యంలో భూసార పరీక్ష తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. భూసార పరీక్ష వలన ఎరువుల మోతాదును భూసార పరీక్ష కార్డులో వివరంగా ఇస్తారని, దానిని ఎలా చూసుకోవాలో రైతులకు కార్డులో ఉన్న విషయాలను వివరించారు.వివిధ రకాల ఎరువుల వర్మీ కంపోస్టు, ఎన్ఎడిఇపి కంపోస్టు, తయారు చేసుకునే విదానం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి శిక్షణా కేంద్రం నుండి జి.పద్మజ, ఎంఎస్.వసంతకుమారి, ఏడిలు, ఎంపిఒలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు నలుగురు రెవెన్యూ ఉద్యోగులు

కొయ్యూరు : రాష్ట్ర స్థాయి రెవెన్యూ ఉద్యోగుల క్రీడా పోటీలకు మండలం నుంచి నలుగురు ఎంపికయ్యారు. ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో నిర్వహించనున్న ఈ పోటీల్లో మండలానికి చెందిన ఇద్దరు విఆర్ఎలు, ఒక ఆఫీస్ సబార్డినేట్, మరో విఆర్ఓ పాల్గంటారు. పోటీలకు ఎంపికైన విఆర్ఎలు జి.లోవరాజు, టి.దుర్గావరప్రసాద్, కార్యాలయ సబార్డినేటర్ రామ్మోహనకుమార్, విఆర్వో టి.పండయ్యలకు సెలవులు మంజూరు చేయాలని తహసీల్దార్ ఆదేశాలు అందాయి.

# 15న కొండపాలెంలో జిల్లా స్థాయి గుర్రాల పందాలు


రోలుగుంట : ఈ నెల 15న మహాశివరాత్రి, పోతురాజుబాబు పండుగను పురస్కరించుకొని మండలంలోని కొండపాలెంలో జిల్లా స్థాయి గుర్రాల పందాలను నిర్వహిస్తున్నామని ఉత్సవ కమిటీ చైర్మన్ బంటు చిరంజీవి తెలిపారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పోటీలకు అన్ని మండలాల నుంచి ఉత్సావంతులైన వారు పాల్గనాలని కోరారు. ప్రధమ, ద్వితీయ, తృతీయ విజేతలకు అదే రోజు సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామని ఆయన తెలిపారు.

# సమస్యలు గుర్తించేందుకే పల్లెనిద్ర




నాతవరం : సమస్యలు గుర్తించేందుకు పల్లెనిద్ర కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని డిపిఒ కృష్ణకుమారి అన్నారు. గురువారం రాత్రి చమ్మచింత గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడాలన్నారు. మరుగుదొడ్లు త్వరితగతిన నిర్మించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మరుగుదొడ్లు నిర్మించకుంటే సంక్షేమ పథకాలు నిలుపుదల అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు, తహసీల్దార్ కనకారావు, గ్రామస్థులు ఉన్నారు.

# అరకు ఇన్‌స్టెంట్ కాఫీకి మంచి డిమాండ్




అరకులోయ: అరకు కాఫీ తాగాలని ఉన్నా ప్యాకెట్లు పెద్దవిగా ఉండడం వల్ల కొనటానికి కొంతమంది ఆలోచించేవారు. రుచి చూడటానికి అంత పెద్ద ప్యాకెట్లు కొనాలా అని వెనుకడుగు వేసేవారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని జీసీసీ ఓ ప్రయత్నం చేసింది. చిన్న ఇన్‌స్టెంట్ కాఫీ పౌడర్ అందుబాటులోకి తెచ్చింది. 2 గ్రాములు, 10 గ్రాముల ప్యాకెట్లను ప్రయోగాత్మకంగా మార్కెట్‌లోకి విడుదల చేసింది. 2 గ్రాముల ప్యాకెట్ రూ.3, 10 గ్రాముల ప్యాకెట్ రూ.12 ధర నిర్ణయించారు. ఒకసారి రుచి చూద్దామనుకునే వారు, ప్రయాణాల్లో వున్నవారు ఈ ప్యాకింగ్ వైపు మొగ్గు చూపుతున్నారు.

# పూర్తిస్థాయిలో మంచినీటి సరఫరా

యలమంచిలి రూరల్ : యలమంచిలి మున్సిపాలిటీతో సహా మండలంలోని 16 గ్రామాలకు తాగునీటి సరఫరా పునరుద్ధరించారు. ప్రధాన పైపులైన్‌కి రంధ్రం పడిన కారణంగా గత మూడు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయింది. ఎట్టకేలకు అధికారులు పూర్తి స్థాయిలో తాగునీటి సరపరా చేయగలిగారు. భారీ రక్షిత మంచినీటి పథకం నుంచి తాగునీరు పంపింగ్ అయ్యే ప్రధాన పైపులైన్‌కు పులపర్తి వద్ద రంధ్రం పడటంతో నీరంతా వృధాగా పోయింది. దీన్ని సరి చేయడానికి అధికారులు అష్టకష్టాలు పడ్డారు. గ్రామాల్లోని రక్షిత మంచినీటి పథకాలకు కూడా ఈ పైపులైన్ ద్వారానే నీరు సరఫరా అయ్యేది. గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా విభాగం అధికారులు ఎట్టకేలకు మరమ్మత్తులు పూర్తి చేశారు. దీంతో మున్సిపాలిటీ పరిధిలోని ట్యాంకులకు నీరు సరఫరా ప్రారంభమైంది. కొళాయిల ద్వారా నీరు రావడంతో పట్టణ ప్రజలు తాగునీటి సమస్య తీరింది.

# జాతీయ ఉపకార వేతనాలకు 19 మంది ఎంపిక

రావికమతం : రావికమతం మండలం మరుపాక ఏపి మోడల్ పాఠశాలకు చెందిన 19 మంది విద్యార్థులు జాతీయ ఉపకార వేతనానికి అర్హత సాధించినట్లు ప్రిన్సిపాల్ కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కూల్ నుంచి ఇప్పటి వరకు 77 మంది ఎన్ఎంఎంఎస్ ఉపకార వేతనాలకు ఎంపికయ్యారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఎనిమిదో తరగతి విద్యార్థులకు అర్హత పరీక్ష నిర్వహించి జాతీయ ఉపకార వేతనాలను అందజేస్తోందని తెలిపారు.. ఇందులో భాగంగా 2017 విద్యా సంవత్సరానికి జాతీయ ఉపకార వేతనాల కోసం గతేడాది నవంబరులో అర్హత పరీక్ష నిర్వహించాంని, ఈ పరీక్షకు మరుపాక ఏపి మోడల్ స్కూల్ నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థులు 25 మంది హాజరయ్యారని చెప్పారు. వీరిలో గున్నా లావణ్య, గల్లా అశ్వని, బేరా శ్రావణి, బుర్రకాయల మాధురి, వేమవరపు శ్రీవిశ్వనాథ, కోటనాగార్జున, విస్సారపు గోవింద, సాసుబిల్లి మనోహర్, చెరుకూటి లీలాభవాని ప్రసాద్, వాలిశెట్టి లీలామాధురి, రాజాన హరిత, కరణం శ్రావణి, కలగ నీరజ, ఉప్పులూరి గంగాపరమేశ్వరి గంజి రేణుక, పట్నాల సాయిశ్రీజ, ముత్యాల సుధారాణి, గొర్లె నవీన్‌కుమార్, యాక మోహన్‌కుమార్ ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ కృష్ణవేణి తెలిపారు.

# నేడు మెగా వైద్య శిబిరం

కొయ్యూరు : వలసంపేట గిరిజా సమేత తాండవేశ్వరస్వామి ఆలయ ఆవరణలో నిర్వహించనున్న శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 10న మెగా వైద్య శిబిరం నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ ప్రతినిధి దుచ్చరి చిట్టిబాబు తెలిపారు. విశాఖపట్నంకు చెందిన కేర్, కేజిహెచ్ ఇతర కార్పొరేట్ ఆసుత్రులకు చెందిన గుండె, మూత్రపిండాలు, స్త్రీసంబంధ, చిన్న పిల్లలు తదితర 12 మంది వైద్య నిపుణులు ఆరోగ్య పరీక్షలు చేస్తారని చెప్పారు.

DISTANCE EDUCATION
B.a., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633

DSC + TET
SGT - & S A Social
Group IV & Group
VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633

**మహారాజశ్రీ గాజువాక ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**S.O.P.16/2017**

**బిట్వీన్**

**రామావత కనకభాయి** ...పిటీషినర్

**అండ్**

**L.I.C. OF INDIA గాజువాక బ్రాంచ్, విశాఖపట్నం, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్** ...రెస్పాండెంట్

**జనరల్ నోటీసు**

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటీషన్‌ను ఇందలి పిటీషినర్ సెక్షన్ **372** ఆఫ్ ఇండియన్ **Succession Act** ప్రకారం **Succession Certificate** ను ఇప్పించమని కోరుచూ పై కోర్టులో సదరు పిటీషన్‌ను దాఖలు చేయగా సదరు పిటీషన్ **15-02-2018 తేదీకి** వాయిదా వేయడమైనది. సదరు వాయిదా రోజున ఎవరికైనను ఎటువంటి ఆక్షేపణలు వున్న యెడల పై కోర్టు వారి ఎదుట పై తేదీన **ఉ 10:30 ని॥లకు** హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియపరుచుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించడమగునని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

**P. శరత్‌బాబు**
**S.(P).ఆదిలక్ష్మి**
**పిటీషనర్ తరపు అడ్వకేట్స్,**
**గాజువాక.**

# జీతాలు లేక ఉద్యోగుల నిరసన



యానాం : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పాలిటెక్నిక్ ఉద్యోగులు జీతాలు ఇవ్వడంలేదని నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. శుక్రవారం ఉదయం ప్రభుత్వ విధులకు హాజరయ్యి కళాశాల ప్రధాన గేటువద్ద నట్టబ్యాడ్జీలు ధరించి తక్షణం జీతాలు చెల్లించాలని నినాదాలు చేశారు. గత మూడు నెలలుగా జీతాలు ఇవ్వడంలో తీవ్రజాప్యం చేస్తున్నారని ఇది ఎంతమాత్రం తగదని పర్మినెంట్ ఉద్యోగులు నిరసన తెలిపారు.

ఈ విషయంపై ఇన్‌ఛార్జి పరిపాలనాధికారి ఎంవి ఎస్ ప్రసాద్‌కు, కళాశాల ప్రిన్సిపాల్ సాజన్‌లకు వేరువేరుగా వినతిపత్రాలు సమర్పించారు. వారం రోజులలోగా వేతనాలు చెల్లించకుంటే తమ ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# భారతీయ జనతా మజ్దూర్ మోర్చా రాష్ట్ర సభ్యులుగా జంగా



అమలాపురం : భారతీయ జనతా మజ్దూర్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అమలాపురం మండలం చిందాడగరువు గ్రామానికి చెందిన జంగా రాజేంద్రకుమార్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా స్థానిక పేరమ్మ అగ్రహారం బిజెపి జిల్లా మున్సిపల్ సెల్ కన్వీనర్ దేవాదుల సూర్యనారాయణమూర్తి స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో రాజేంద్రకుమార్ మాట్లాడారు. తనకు భారతీయ జనతా మజ్దూర్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించిన సందర్భంగా భారతీయ జనతా మజ్దూర్ మోర్చా ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన కార్మిక అభివృద్ధి పథకాలను గ్రామస్థాయిలో కార్మిక కుటుంబాలకు లబ్దిచేకూరే విధంగా కృషి చేస్తానని అన్నారు. అలాగే కార్మిక సంఘాలను స్థాపించి బిజెపిని బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, మజజ్దూర్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వీరబాబు, జిల్లా అధ్యక్షులు మాలకొండయ్య, మజ్దూర్ మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఎం.శ్రీదేవిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మున్సిపల్ సెల్ కన్వీనర్ దేవాదుల సూర్యనారాయణమూర్తి, మజ్దూర్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రాంబాబు, మజ్దూర్ మోర్చా నాయకులు యర్రంశెట్టి వెంకన్న, కొండేటి ఈశ్వర్‌గౌడ్, దొమ్మేటి వెంకట్రావు, లింగోలు సత్తిరాజు, పరమట ప్రసాద్, బొక్కా చిన్న, గొవ్వాల అచ్యుతరామయ్య తదితరులు పాల్గొని రాజేంద్రప్రసాద్‌కు అభినందనలు తెలియజేసారు.

# రైతులకు భూసార పరీక్ష కార్డులు పంపిణీ



ఆలమూరు : మండల పరిధి చింతలూరులో శుక్రవారం సర్పంచ్ గెద్దాడ వెంకటనారాయణ మూర్తి ఆధ్వర్యంలో చంద్రన్న రైతు క్షేత్రం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కె.వి.ఎన్. రమేష్ కుమార్ మాట్లాడుతూ కాండం తొలిచే పురుగు వరిచేలపై అక్కడక్కడ కనిపిస్తుందని, చ॥మీ॥కు 5% పిలకలు నష్టం అంటే ఆర్థికనష్ట పరిమిత స్థాయి దాటితే తప్ప పురుగుమందులు పిచికారి చేయరాదని అన్నారు. నివారణకు గాను ఎకరానికి ప్రొఫినోపాస్ 400 మి.లీ. లేదా కార్టఫ్ హైడ్రో క్లోరైడ్ 400 గ్రా॥ పిచికారి చేయమని కోరారు. సుడిదోమపై రైతులకు అవగాహన కల్పిస్తూ ముందు దశ నివారణ చర్యగా ప్రకృతి సిద్ధంగా చేసిన తూడికాడ కషాయం ఎకరానికి 5 లీటర్లుచొప్పున 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని అని తెలియజేసారు. అనంతరం భూషార పరీక్ష కార్డులను పంపిణీ చేసి కార్డుల ఆధారంగా ఎరువులు ఏవిధంగా వాడాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ చిన్నం భువనేశ్వరి, ఎంపిఈఓలు పి.శ్రీలక్ష్మి, ఆర్.వీరవేణి, రైతులు ముత్యాల కృష్ణమూర్తి, వైట్ల రాంబాబు, వైట్ల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గాలి మృతికి సంతాపం

తాళ్లరేవు : మాజీమంత్రి ఎంఎల్‌సి టిడీపీ సీనియర్ నాయకుడు గాలి ముద్దుకృష్ణమనాయుడు అకాల మృతికి టిడీపీ నాయకులు తీవ్ర సంతాపం తెలియజేశారు. మంత్రిగా ఎంఎల్‌సిగా పార్టీకీ, రాష్ట్రానికి అపారమైన సేవలు అందించారని ఆయన మృతి పార్టీకి తీరని లోటని ఆయన ఆత్మకు శాంతికలగాలని కోరారు. సంతాపం తెలియజేసిన వారిలో ఎంపిపి టేకుమూడి అనంతలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యురాలు పి. రామలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం. గంగసూర్యనారాయణ, టిడిపి మండల అధ్యక్ష, కార్యదర్శులు దున్నా సత్యనారాయణ, వి. వీరబాబు, టి. లక్షణరావు, ఉంగరాల వెంకటేశ్వరరావు, డి. బాబి, సర్పంచ్‌లు, ఎంపిటిసీలు, టిడీపీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బీచ్‌లో స్వచ్ఛ భారత్



యానాం : స్థానిక నిక్‌నెట్ సిబ్బంది రాజీవ్‌గాంధీ బీచ్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఉదయం రాజీవ్ గాంధీ బీచ్‌లో పరిసరాల పరిశుభ్రత, చెత్తా చెదారాన్ని తొలగించి డంపుతొట్టెలో వేశారు. ప్రతిఒక్కరూ ఉపయోగించే వ్యర్థాలను మున్సిపాల్టి ఏర్పాటుచేసిన తొట్టెలో వేయాలని సూచించారు. పరిశుభ్రతవలన రోగాలు దరిచేరవని సూచించారు. ఈ కార్యక్రమంలో నిక్‌నెట్ సైన్‌టిస్ట్ కె. మధుసూదనరావు ఉద్యోగులు శ్యామలరావు, శైలజ, ప్రభాకర్, మున్సిపాల్టీ పారిశుద్ధ్య కార్మికులు, సుపర్‌వేజర్ గూటం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్.ఎం.ఇ. సెంటర్ కొత్త భవనంలో ప్రారంభం



విశాఖపట్నం: విశాఖపట్నం పాత పోస్టాఫీసు వద్దనున్న ఎస్.బి.ఐ., ఎస్.ఎం.ఇ. సెంటర్ ప్రజల సౌకర్యార్థం కలెక్టర్ ఆఫీసు కాంపౌండ్‌లో నూతన భవనంలోకి మార్చబడినది. మణి పల్వశన్, చీఫ్ జనరల్ మేనేజర్, ఎస్.బి.ఐ., అమరావతి సర్కిల్‌చే ప్రారంభించడమైనది. ఈ సందర్భంగా సి.జి.ఎం. మాట్లాడుతూ సకల హంగులతో కూడిన నూతన భవనానికి తమ ఎస్ఎంఇ సంటర్ మారటం ఆనందంగా ఉందని, రుణ మంజూరులో భారతదేశంలో మూడవ స్థానం సాధించిందని ఇది తమ నిబద్ధతకు నిదర్శమన్నారు. ముద్ర మరియు స్టాండప్ ఇండియా వంటి రుణాలకు తాము అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంకు ఎస్‌బిఐ జనరల్ మేనేజర్ (ఎన్.డబ్ల్యూ-1) రఘురామ్ శెట్టి, ఎస్‌బిఐ జనరల్ మేనేజర్ (ఎన్.డబ్ల్యూ - 2) ఆర్.వి. దేశ్‌పాండే, విశాఖ, ఎ.ఒ., డిజిఎం, ఎం.బి. దివాకర్, రీజనల్ మేనేజర్లు, ఇతర ఎజిఎంలు, బ్రాంచి మేనేజర్లు, ఎస్‌బిఐ అసోసియేషన్ మరియు యూనియన్ నాయకులు సిడిబి సుందర్ ఎన్. సాంబశివరావు తదితర అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బ్రాహ్మణ వధూవరుల పరిచయవేదిక

అమలాపురం : జనహిత మ్యాట్రిమోనీ వారి సారధ్యంలో ఈనెల 11వ తేదీ (ఆదివారం)మధ్యాహ్నం 1 గం..నుండి సాయింత్రం 6గం..వరకు రాష్ట్రస్థాయి బ్రాహ్మణ వధూవరుల పరిచయవేదిక నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక కూచిమంచివారి అగ్రహారం, కృష్టారావు వీధిలో ఉన్న కామాక్షి పీఠం ఆవరణలో జరుగునని తెలిపారు. కామాక్షీ దేవత ఆశీస్సులు పొందుతూ ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వదువుల తల్లితండ్రులకు కోరుచున్నట్లు నిర్వాహకులు కె.రామారావు తెలిపారు. వివరాలకు 9949413661, 9885385611 నెం..లను సంప్రదించవలెనని రామారావు కోరారు.

# ఘనంగా నులిపురుగుల నివారణ దినోత్సవం



యూనాం : నులిపురుగు నివారణ దినోత్సవాన్ని యానాంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవంలో ప్రభుత్వ ఆసుపత్రి డిడి పాఠశాల విద్యార్థులకు నులిపురుగు మాత్రలను వేశారు. చిన్న పిల్లలకు నులిపురుగు వలన అనారోగ్యం పాలవుతారని ఈ మాత్రలు వాడటంవలన వారు ఆరోగ్యంగా ఉంటారన్నారు. అన్ని గ్రామాలలో వైద్య సిబ్బందితో ఈ మాత్రలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఎడి కాశీ సత్యనారాయణ, వైద్యులు, హెడ్ నర్సులు, ఎఎన్‌ఎంలు వైద్య సిబ్బంది తదితరుల పాల్గొన్నారు.


# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ అవిష్కారణ



విశాఖపట్నం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 2018 నూతన సంవత్సర క్యాలెండర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త సనపల చంద్రమౌళి శుక్రవారం మాధవధారలో గల మౌళి క్యాజిల్స్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులకు క్యాలెండర్‌ను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న పార్టీ కార్యకర్తలకు అభిమానులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటి అధికార ప్రతినిధి సీపాన రాము అద్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి అళ్ళ శివగణేష్, రాష్ట్ర ప్రదాన కార్యదర్శి రొయ్యి వెంకటరమణ, 39వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పప్పల సునీత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు బి.బాలకృష్ణ, నగర పార్టీ కార్యదర్శులు బి.తిరుమలరావు, బి.దమయంతి, శివశంకర్‌రావు, ఎస్.సురేష్, పి.ప్రతాప్, పైడి శ్రీనివాసరావు, పైడి కృష్ణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ లేకుండా

## జీర్ణాశయం నుండి నాణాన్ని బయటకు తీసిన ఆపోలా ఆసుపత్రి వైద్యులు



కాకినాడ : పిఠాపురం వాస్తవ్యులు మోతి శివప్రసాద్, దుర్గల కుమారుడు మోతి నాగబాబు (10) అకస్మాతుగా వారం రోజుల క్రితం ఐదు రూపాయల నాణెం మ్రింగడం జరిగింది దీంతో బాలుడు తీవ్రమైన వాంతులు, క ు ం ప ు ల ు ప ి ం ు తో బాధపడుతూండటంతో కుటుంబ సభ్యులు బాలుడ్ని కాకినాడ అపోలో వైద్యుడైన డాక్టర్ పంపన రాజు వద్దకు తీసుకురాగ ఆయన మెడికల్ గ్యాస్ట్రో ఎంటరోలాజిస్ట్ డాక్టర్ అల్లు రవికుమార్ వద్దకు పంపగా ఆయన బాలుడ్ని పరీక్షించి జీర్ణాశయంలో నాణం ఉందని నిర్ధారించారు. అనంతరం బాలుడ్ని ఆరోగ్య పరిస్థితి పరీక్షించి ఆపరేషన్ అవసరం లేకుండా ఎండోస్కోపి ద్వారా కెమెరా లోపలికి పంపించి ఫారిన్ బాడీ ఫోర్సిప్స్ ద్వారా నాణాన్ని బయటకు తీసారు. బాలుడు నిరుపేద కావడంతో ఈ చికిత్స ఉచితంగా చేయడం జరిగిందని తెలిపారు. ఇటువంటి నాణెములుగాని, చిన్నపిల్లలు ఆడుకునే చిన్న బొమ్మలు, వస్తువులు గాని చిన్న పిల్లలు మ్రింగినపుడు ఈ విధమైన చికిత్స ద్వారా వీలైనంత త్వరగా తీయగలమని వైద్యులు తెలియజేశారు.

# ఆంధ్రాకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ

## రిలే నీరాహారదీక్ష చేపట్టిన రాధమ్మ



అమలాపురం : కేంద్ర బడ్జెట్‌లో ఎపికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ న్యాయవాది, సామాజికవేత్త బిఎస్ రాధమ్మ తన అభిమానులతో కలిసి స్థానిక గడియార స్థంభం సెంటర్‌లో శుక్రవారం రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్‌కు ఏవిధమైన అభివృద్ధి నిధులు కేటాయించకపోవడం శోచనీయమని బిఎస్ రాధమ్మ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీకి మిత్రపక్షన తెలుగుదేశం పార్టీకి విభజన చట్టంలోని నిబంధనలను, హామీలను నీరుకార్చారన్నారు. తక్షణమే లోటు బడ్జెట్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదాతోపాటు, విశాఖపట్నం రైల్వేజోన్‌కు నిధులు కేటాయించాలని, పోలవరం ప్రాజెక్టుకు పూర్తి నిధులు రైతులకు న్యాయం చేయాలని ఆమె డిమండ్ చేశారు. అలాగే ఈ శిబిరంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా కల్పించాలని, జై ఆంధ్ర, జైజై ఆంధ్రా అంటూ నినాదాలు చేశారు. ఈ రిలే నిరాహారదీక్ష శిబిరంలో రాధమ్మతో పాటు కర్రా సీత, యిళ్ళ నరసింహరావు, ఆకెళ్ళ ధన్వంతరి, వస్కా లక్ష్మి, కొల్లి శ్రీనివాసరావు, పి.లక్ష్మి, శీలం రామలక్ష్మి, తాడి స్వాతిలు పాల్గొన్నారు. ఈ దీక్షా శిబిరాన్ని సందర్శించిన వారిలో గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ కుడుపూడి సూర్యనారాయణరావు, న్యాయవాది శాంతికమల, కుడుపూడి త్రినాధరావు, నల్లా మల్లిబాబు, పట్నాల వెంకటరమణ, అయితాబత్తుల బుజ్జిదొరతో పాటు పలువురు రాధమ్మ చేపట్టిన ఈ దీక్షకు సంఫీ భావం తెలిపారు.

జనసేన మద్దతు : సామాజిక వేత్త బిఎస్ రాధమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక హోదాకై దీక్ష చేస్తున్న రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని జనసేన సేవకులు సందర్శించి తమ మద్దతు తెలిపారు. జనసేపార్టీ అధ్యక్షుడు పవన్‌క ళ్యాణ్, రాష్ట్ర హక్కులు గురించి పోరాడే ఏ కార్యక్రమానికి తాను మద్దుతు పలుకుతానని తెలిపారని పట్టణ జనసేన అధ్యక్షుడు ఆర్‌డి ఎస్ ప్రసాద్ అన్నారు. మద్ధతు ప్రకటించిన వారిలో వెంకట బాబ్జి, సూ దా చిన్న, జీవన్, నాగేంద్ర, శ్రీనిధి సతీష్, అప్పారి వెంకటరమణలు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ మద్దతు : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తామని మిత్రపక్ష పాలిత రాష్ట్రాన్ని ప్రధాని నరేంద్ర మోడి మోసగించారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ముషిణి రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం ప్రత్యేక హెూదాపై రిలే నిరాహార దీక్ష చేపట్టిన సామాజిక వేత్త బిఎస్ రాధమ్మను శిబిరం వద్ద తన తోటి నాయకులతో కలిసి తమ మద్దతు తెలియజేశారు. మద్దతు తెలిపిన కాంగ్రెస్‌పార్టీ నాయ కులలో రూరల్ మండల పార్టీ కుడిపూడి శ్రీనివాసరావు, అయితా బత్తుల సుభాషిణి, తదితరులు ఉన్నారు.

# నవ్యాంధ్ర పుస్తక మహోత్సవాలు

## - ఎన్టీఆర్ ట్రస్టు సిఇఓ విష్ణువర్ధన్



కాకినాడ : రాష్ట్ర స్థాయి3వ నవ్యాంధ్ర పుస్తక మహోత్సవాలు 18 వరకు కాకినాడ ఆనందభారతిలో నిర్వహించడం జరుగుతుందని ఎన్టీఆర్ ట్రస్టు సిఇఓ విష్ణువర్ధన్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఆనందభారతిలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా , మరో అతిధులు ప్రముఖ రచయిత వాడ్రేవు వీరలక్ష్మీదేవి, నగర కమిషనర్ కె.శివపార్వతి విచ్చేయనున్నారన్నారు. ఆనందభారతి ప్రాంగణంలో నేటి నుండి 18 వరకు ప్రతి రోజూ మధ్యాహ్నం 2గంటల నుండి రాత్రి 9 గంటల వరకు జరిగే ఈ ప్రదర్శనలో ప్రముఖ రచయితల రచనలు, ఆత్మ కథలు, డిక్షనరీలు , ఎన్‌సైక్లోపిడియా, బాలల సాహిత్యం వంటి లక్ష పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ ప్రదర్శనలలో భాగంగా ప్రతీ రోజు ఒక్కొక్క అంశంపై చిత్రలేఖనం పోటీలు చర్చాగోష్టి నిర్వహించి బహుమతులు అందజేస్తామన్నారు. అలాగే రాష్ట్రంలో విజయవాడ, విశాఖపట్టణం, కాకినాడలతో పాటు అన్ని జిల్లాలో పుస్తక ప్రదర్శనలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టామన్నారు. గత10 సంవత్సరాలుగా గ్రంధాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం పుస్తకాలు కొనుగోలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం పుస్తకాలు కొనుగోలు చేసే కార్యక్రమం చేపట్టాలని ఆయన కోరారు. ప్రభుత్వ ప్రోత్సాహంతోనే పుస్తక ప్రచురణకర్తలు మనుగడ సాగించగలరన్నారు. ఈ సందర్భంగా నవ్యాంధ్ర పుస్తక మహోత్సవ అధ్యక్షులు స్వర్ణ వెంకటనారాయణ మాట్లాడుతూ భారత దేశంలో టెలివిజన్ల రాకతో పుస్తకాల పఠనం తగ్గిందని అయితే సమాజ హితానికి ఉపయోగపడే పుస్తకాల పట్ల ప్రజలు మక్కువ చూపుతున్న విషయాన్ని గుర్తు చేస్తూ ప్రభుత్వాలు ప్రచురణకర్తలకు సహకరిస్తే మరిన్ని పుస్తకాలు సమాజానికి ఇస్తామనే ఆశాభావం వ్యక్తంచేసారు. రాష్ట్ర వ్యాప్తంగా11 ప్రదేశాలలో ఈ నవ్యాంధ్ర పుస్తక మహోత్సవాలు ఏర్పాటు చేస్తున్నామని అందులో భాగంగా విజయవాడ తరువాత కాకినాడలో ఈ ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతీరోజు సాహిత్యంలో' దీపదారులు అనే అంశంపై అవగాహన సదస్సు ఉంటుందన్నారు.కావున సాహిత్యాభిమానులు, పాఠకులు ఈపుస్తక ప్రదర్శనను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విబిఎఫ్ అధ్యక్షులు వెంకటనారాయణ, వాడ్రేవు వీరలక్ష్మి దేవి,రామచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# చిత్రభాను

## గాయత్రి రివ్యూ

మోహన్‌బాబు.. పరిచయం అక్కర్లేని పేరు. కథానాయకుడిగా, ప్రతినాయకుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఆయన పోషించినన్ని పాత్రలు మరే నటుడూ చేయలేదంటే అతిశయోక్తి కాదేమో! ఒక్క ముక్కలో చెప్పాలంటే నటనకు ఆయన ఒక నిఘంటువు. ఏ డైలాగ్‌ను ఎలా పలకాలో ఎక్కడ పెంచాలో.. ఎక్కడ తుంచాలో తెలిసిన అతికొద్దిమంది నటుల్లో మోహన్‌బాబు ముందు వరుసలో ఉంటారు. చాలా రోజుల తర్వాత ఓ పూర్తిస్థాయి పాత్రలో ఆయన నటించిన చిత్రం గాయత్రి. మదన్ దర్శకుడు. టీజర్, ట్రైలర్‌లు సినిమాపై అంచనాలను పెంచేశాయి. ముఖ్యంగా మోహన్‌బాబు ఈజ్ బ్యాక్ అనేలా ఉన్నాయి. మరి ఆ అంచనాలను గాయత్రి అందుకుందా? రెండు పాత్రల్లో మోహన్‌బాబు నట విశ్వరూపాన్ని మదన్ వెండితెరపై ఎలా చూపించారు?

కథేంటంటే: దాసరి శివాజీ(మోహన్‌బాబు) ఒక స్టేజ్ ఆర్టిస్ట్. శారదాసదన్ అనే అనాథాశ్రమాన్ని నడుపుతుంటాడు. డబ్బు కోసం మారువేషం వేసుకుని న్యాయస్థానంలో శిక్ష పడిన వారి స్థానాల్లోకి వెళుతుంటాడు. అలా డబ్బు సంపాదిస్తుంటాడు. అతని కూతురు గాయత్రి (నిఖిలా విమల్) చిన్నప్పుడే తప్పిపోతుంది. పాతికేళ్లుగా ఆమె కోసం వెతుకుంటాడు. చివరికి ఆమె జాడ తెలుస్తుంది. ఇద్దరూ కలవబోతున్నారనగా గాయత్రి పటేల్(మోహన్‌బాబు).. శివాజీని కిడ్నాప్ చేస్తాడు. గాయత్రి పటేల్.. శివాజీని ఎందుకు కిడ్నాప్ చేయాల్సి వచ్చింది? శివాజీ గతం ఏంటి? తండ్రీకూతుళ్లు ఇద్దరూ కలిశారా? లేదా? అన్నదే కథ.

ఎలా ఉందంటే: తండ్రీకూతుళ్ల అనుబంధం నేపథ్యంలో సాగే కథ ఇది. చిన్నప్పుడే తప్పిపోయిన తన కూతురిని అన్వేషిస్తూ ఓ తండ్రి సాగించిన ప్రయాణం ఇది. కథగా చెప్పుకుంటే సెంటిమెంట్ పాళ్లు ఎక్కువగా కన్పిస్తున్నా, తగినన్ని కమర్షియల్ అంశాలు కూడా జోడించారు. ఫైట్లు, పాటలతో వినోదానికి ఢోకా లేకుండా చూసుకున్నారు. తొలి సగంలో కథ పెద్దగా ఉండదు. ఆయా పాత్రలను పరిచయం చేయడంతోనే ప్రథమార్థం పూర్తవుతుంది. ద్వితీయార్థం ఫ్లాష్‌బ్యాక్‌తో మొదలవుతుంది. శివాజీ(విష్ణు) అతని భార్య శారద(శ్రియ) మధ్య పరిచయం, వారి ప్రేమ, పెళ్లి ఇవన్నీ ఫ్లాష్‌బ్యాక్‌లో చూపించారు. మోహన్‌బాబు పాత్రలో విష్ణు కన్పించడం మంచు అభిమానులకు నచ్చుతుంది. ఒక రకంగా మంచి ప్రయత్నం ఇది. గాయత్రి పటేల్ రాకతో కథ రసవత్తరంగా మారుతుంది. నిజానికి ఈ కథలో మలుపులు గాయత్రి పటేల్ రాకతోనే మొదలవుతాయి. చివరి 40 నిమిషాలు పట్టు సడలకుండా తెరకెక్కించారు. కథలో మలుపులు, ఉత్కంఠ, భావోద్వేగాలు ఆకట్టుకుంటాయి. ఒక విధంగా ప్రీ క్లైమాక్స్, క్లైమాక్సే ఈ సినిమాను నిలబెట్టాయి. మధ్యమధ్యలో మోహన్‌బాబు పలికిన పొలిటికల్ డైలాగులు, నాయకులపై వేసిన సెటైర్లు చప్పట్లు కొట్టించేలా చేస్తాయి. ప్రత్యేక హోదాపై కూడా ఒక డైలాగ్ వదిలారు. కాకపోతే అది కాస్తా బీప్‌గా సెన్సార్ కత్తెరకు చిక్కుకుంది.

ఎవరెలా చేశారంటే: మోహన్‌బాబు ద్విపాత్రాభినయం చేసిన చిత్రమిది. శివాజీగా, గాయత్రి పటేల్‌గా రెండు పార్శ్వాలను చూపించారు. శివాజీ కంటే గాయత్రి పటేల్‌కే ఎక్కువ మార్కులు పడతాయి. తనదైన డైలాగ్ డిక్షన్‌తో ఆకట్టుకున్నారు. విష్ణు కన్పించింది కాసేపే. అయినా అతని నటన ఆకట్టుకుంటుంది. శ్రియది అతిథి పాత్ర అనుకోవచ్చు. అయితే ఆమె ఉన్నంతసేపూ భావోద్వేగాలు పండాయి. గాయత్రిగా నిఖిలా విమల్, శ్రేష'గా అనసూయ ఆకట్టుకుంటారు. తమన్ పాటలు బాగున్నాయి. 'వేకువమ్మా..వేకువమ్మా రావే', 'ఒక నువ్వు ఒక నేను' పాటలు మళ్లీ వినాలనిపించేలా ఉన్నాయి. డైమండ్ రత్నబాబు అందించిన సంభాషణలు అదనపు బలం. సర్వేష్ మురారి కెమెరా పనితనం ఆకట్టుకుంటుంది. కథలో ఒక కొత్త పాయింట్ ఉంది. దర్శకుడు దాన్ని తండ్రీకూతుళ్ల అనుబంధం మేళవించి కుటుంబ ప్రేక్షకులకు నచ్చేలా తెరకెక్కించారు.

## తొలిప్రేమ ట్విట్టర్ టాక్



వరుణ్ తేజ్ నటించిన రొమాంటిక్ లవ్ డ్రామా తొలిప్రేమ చిత్రం ఫిబ్రవరి 10 నుంచి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కానీ యుఎస్ లో ఈ చిత్రాన్ని ఒకరోజు ముందుగా అంటే నేడు విడుదల చేయనున్నారు. ఇప్పటికే ఈ చిత్ర ప్రీమియర్ షోలు యుఎస్ లో ప్రదర్శించబడ్డాయి. యుఎస్ అభిమానుల నుంచి ఈ చిత్రానికి మంచి టాక్ వస్తోంది. రొమాంటిక్ లవ్ స్టోరీ తరహా చిత్రాలు యుఎస్ ఆడియన్స్ ని బాగా ఆకట్టుకుంటాయి. రాశి ఖన్నా, వరుణ్ తేజ్ జంటకు టీజర్ ట్రైలర్ లో ఇప్పటికే మంచి మార్కులు పడ్డాయి. తొలిప్రేమ చిత్రానికి యుఎస్ ప్రీమియర్స్ నుంచి సూపర్ పాజిటివ్ రిపోర్ట్స్ వస్తున్నాయి. తొలిప్రేమ చిత్రంలోని అన్ని పాటలకు ఇప్పటికే మంచి రెస్పాన్స్ వచ్చింది. చిత్రంలో బ్యాక్ గ్రౌండ్ సంగీతం కూడా థమన్ అదరగొట్టేశాడు. థమన్ వర్క్ కు ప్రశంసలు దక్కుతున్నాయి. తొలిప్రేమ చిత్ర ఫస్ట్ హాఫ్ ఆకట్టుకునే విధంగా ఉంది. వరుణ్, రాశి ఖన్నా తమ పెరామెన్స్ తో ఆకట్టుకున్నారు.

ఫీల్ గుడ్ ఎంటర్ టైనర్ గా తొలిప్రేమ చిత్రానికి మంచి రెస్పాన్స్ వస్తోంది. కానీ కథ ఇంకాస్త బాగుండాల్సిందనే అభిప్రాయం ఆడియన్స్ నుంచి వ్యక్తం అవుతోంది. ఓవరాల్ గా ఈ చిత్రం యువతని ఆకట్టుకునే విధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## విద్య వైజ్ఞానిక ప్రయోగాలుతోనే మంచి భవితం

### మూఢనమ్మకాలు, చేతబడి, చిల్లంగిపై ప్రదర్శనలు

### పార్వతీపురం ఎఎస్పీ దీపిక వెల్లడి



పాచిపెంట : దాదాపుగా 21వ శతాబ్దంలో ఉన్న మనం ఇంకా పాతకాలం మూఢనమ్మకాలపై అనేక మంది ఆధారపడి జీవిస్తున్నారని అందుకు తగిన రీతిలో విద్యార్థిని విద్యార్థులు వైజ్ఞానిక మార్గం వైపు ముందుకు సాగాలని పార్వతీపురం ఎఎస్పీ ఎం.దీపిక కోరారు. శుక్రవారం పాచిపెంట మండలం పాంచాళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన విద్య వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫైర్)ను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఎఎస్పీ దీపిక ప్రసంగిస్తూ సమాజంలో ఇంకా చిల్లంగి, చేతబడి వంటి మూఢనమ్మకాలుతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు, నష్టాలకు గురికావల్సి వస్తుందని తెలిపారు. విద్యార్థులు లింగబేధం లేకుండా సైన్స్ పట్ల చక్కని ఆసక్తి కలిగి ఉండాలని కోరారు. ఈ సందర్భంగా మూఢనమ్మకాలుపైన చిల్లంగి చేతబడి వంటి కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఎఎస్పీ ప్రారంభించారు. సమాజ మూలాల్లో దాగి ఉన్న పేదరిక, అమాయకత్వం, ఆవిద్య ఆధారంగా మూఢనమ్మకాలపై జనం, నమ్మకం పెంచుకొని బ్రతుకుతున్నారని తెలిపారు. విద్యార్థులు, మారుమూల ప్రాంతాలకు చెందిన వారైన ప్రయోగాలు సైన్స్ పట్ల మంచి ఆకలింపు కలిగి ఉండడాన్ని ఆమె అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలకు పోలీసుశాఖ తరపున తగినంత ప్రోత్సాహాన్ని అందిస్తామని తెలిపారు. అలాగే మూఢనమ్మకాలుతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కార్యక్రమాలు తమశాఖ పరంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సాలూరు సిఐ జి.సంజీవరావు ప్రసంగిస్తూ విద్యార్థిని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్య అవగాహన పట్ల ఆసక్తి కలిగి ఉంటే మారుమూల ప్రాంతాలు నుండి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన వారు అనేకమంది ఉన్న విషయం గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన ఉప జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రమణమ్మ ప్రసంగిస్తూ విద్యార్థులు సుమారు 125 రకాలైన స్టాల్స్‌ను ఏర్పాటు చేసి తమ సత్తాను చాటిన విషయాన్ని ఆమె అభినందించారు మరిన్ని ప్రయోగాలు చేపట్టి తమ మేదడుకి పదును పెడుతూ ఉంటే నేటి చిన్న ప్రయోగాలే భవిష్యత్‌లో శాస్త్ర సంకేతిక రంగాలకు ప్రతినిధులుగా ఎదగ గలరని తెలిపారు. పాచిపెంట మండల విద్యా విస్తరణాధికారి పి.జోగారావు హైస్కూల్ హెచ్‌ఎం టి. నాగేశ్వరరావు, పాచిపెంట ఎస్‌ఐ ఎ.సన్యాశినాయుడు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పారమ్మ కొండ జాతర భద్రత ఏర్పాట్లుపై ఎఎస్పీ పరిశీలన



పాచిపెంట : ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దు గిరిజనుల ఆరాద్య దైవం పారమ్మతల్లి జాతరకు అవసరమైన అన్ని భద్రత ఏర్పాట్లు పట్ల శ్రద్ధ వహించాలని పార్వతీపురం ఎఎస్పీ ఎం.దీపిక ఆదేశించారు. సాలూరు సర్కిల్ పరిధి పాచిపెంట మండలంలో గల గిరిజన ప్రాంతంలో గల పారమ్మకొండపై తల్లిని కొలిచేందుకు లక్షలాది భక్తులు తరలి రానున్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకొని ఈనెల 12 నుంచి 14 వరకు మూడు రోజులప ఆటు తలపెట్టిన జాతర ఉత్సవాలకు ఉభయ రాష్ట్రాలకు చెందిన భక్తులు తరలివచ్చి తమ మొక్కులు చెల్లించడం శతాబ్దాల కాలం నుండ జరుగుతుంది. ఈనేపథ్యంలో సాలూరు హిందు ఐక్యవేదిక ప్రతినిధులు, పారమ్మకొండ ఆలయ అభివృద్ధి కమిటీ, దేవాదాయ ధర్మాదాయశాఖ, పలు స్వచ్ఛంద సంస్థలు జాతర ఏర్పాటుకి తమవంతు కార్యక్రమాలు ఇప్పటికే చేపట్టారు. క్యూలైన్లు ఏర్పాటు, సుమారు మూడు వేల అడుగులతకు పైబడి గిరిశిఖరమున గల అమ్మవారి ఆలయం వరకు విద్యుత్ లైటింగ్, త్రాగునీటి వసతులు ఏర్పాటు వంటివి చకచక జరుగుతున్నట్లు అభివృద్ధి, ట్రస్ట్‌బోర్డు కమిటీ చైర్మన్ బొన్నాడ శ్రీనివాస్ శుక్రవారం ఆలయ ప్రాంగణంలో తెలిపారు. పార్వతీపురం అదనపు ఎస్పీ దీపిక యాత్రికులు జాతర స్థలంకి ఏవిధంగా చేరుకుంటారు, తిరిగి ఏవిధంగా వెళ్తారు అనే అంశాలు పరిశీలించారు. నాగదేవత గుడి, పాండవుల గృహ, మార్గమధ్యలో వెలసిన వరలక్ష్మి ఆలయం తదితర ప్రదేశాలను ఆమె స్వయంగా పరిశీలించారు. ట్రాఫిక్ జామ్ కావడం, యాత్రికులకు ఇబ్బందులు, రిస్క్ కలిగించిన ప్రదేశాలను ఆమె స్థానిక పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి వచ్చే రహదారి వద్ద ఒకచోట కల్వర్టు పాడైనందున అక్కడ చిన్న సమస్య ఉంటుందని సాలూరు సిఐ సంజీవరావు, పాచిపెంట ఎస్‌ఐ ఎ.సన్యాసినాయుడు ఎఎస్పీకి వివరించారు. అలాగే యాత్రికులకు తిరిగి వెళ్లేమార్గాన్ని కూడా ఆమె పరిశీలించారు. 26వ జాతీయ రహదారి వెంబడి పారమ్మకొండకి చేరుకున్న భక్తులు తిరిగి వినాయకుని గుడి ఎదురుగా పెదచీపురువలస గ్రామం పైకి గల రహదారి వెంబడి వాహనాలతో కోస్టువలస, గుంటమామిడివలస, కందిరివలస మీదుగా జేగిరాం వద్ద జాతీయ రహదారికి చేరుకొని సాలూరు పట్టణం వైపు కాని లేదా పాచిపెంట మండలంకి ఒరిస్సా గ్రామాలకు తిరుగు ప్రయాణంగా వెళ్లే రహదారిని ఆమె పరిశీలించారు. జాతర ముగిసిన వరకు ప్రత్యేక నిఘాతో పోలీసులు వ్యవహరించాలని సాలూరు సర్కిల్ పోలీసు అధికారులకు ఆదేశించారు.

## చంద్రన్న బీమా బాండ్ల పంపిణీ

వేపాడ : మండలంలోని 3969 మంది చంద్రన్న బీమా సభ్యులకు శుక్రవారం ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి చేతుల మీదుగా బీమా బాండ్లను పంపిణీ చేశారు. వెలుగు ఎంపిఎం ఎ.వి.రమణ, సిసిలు పాల్గొన్నారు.


### రాయుడుపేట - చలుమూరివానిపాలెం

## రోడ్డు పనులు పటిష్టంగా చేపట్టాలి

### ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

వేపాడ : మండలంలోని రాయుడుపేట - చలుమూరి వానిపాలెం రోడ్డు పనులు చిరకాలం మన గలిగేలా పటిష్టంగా నిర్మించాలని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. శుక్రవారం ఆమె ఈ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 3.3 కిలో మీటర్ల పొడవు గల ఈ రోడ్డును బి.టి. రోడ్డుగా మార్చేందుకు కోటి 75 లక్షలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ రహదారి నిర్మాణంతో రాయుడు పేట, చలుమూరివానిపాలెం, నల్లబిల్లి గ్రామాలతో పాటు కస్తూర్భా, ఆదర్శపాఠశాలలకు కూడా రహదారి సౌకర్యం కలుగుతుందన్నారు.

రాయుడుపేటలో చంద్రన్న ముందడుగు : దళిత తేజం - తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాయుడు పేట గ్రామంలో చంద్రన్న ముందడుగు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ దళిత సంక్షేమం - అభివృద్ధి లక్ష్యంగా మండలంలో ప్రధానంగా ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో బొద్దాం కె.జి.పూడి, రోడ్డు వెడల్పు పనులు, చామలాపల్లి - వెంకయ్యపాలెం, డి.ఆర్.పేట-పోతుబందిపాలెం, వీలుపర్తి - బొర్రవలస గ్రామాలకు నూతనంగా తారురోడ్ల నిర్మాణం పూర్తి చేశామన్నారు. ఆనాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించిన నాటి నుంచి నేటి వరకు తెలుగుదేశం పార్టీ వెన్నంటి ఉండడమే కాకుండా మా కుంటుంబానికి అండగా ఉంటున్న మీ అందరికీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారుర. ఈ కార్యక్రమంలో భాగంగా వీలుపర్తి దేశం పార్టీ నాయకుడు శానాపతి అప్పారావు భోజనవసతి కల్పించగా మండల దేశం పార్టీ నాయకులు, పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.




## చినగుడిపాల ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలకు సిఫారసు

### ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

వేపాడ : మండలంలో చినగుడిపాలలో 99 మందికిపైగా లబ్ధిదారులు మరుగుదొడ్ల పనులను చేపట్టి దరఖాస్తులు సమర్పిస్తే ఫీల్డ్ అసిస్టెంట్ లండ పెంటయ్య వాటిని ఆన్‌లైన్ చేయకుండా ఇంట్లో ఉంచుకోవడం క్షమించరాని నేరమని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆ గ్రామానికి చెందిన కొంతమంది లబ్ధిదారులు, నాయకులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి లబ్ధిదారులకు న్యాయం చేయవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ నిర్వాకంపై పత్రికల్లో వచ్చిన కథనాలను తాను చదవడం జరిగిందని ఐఎస్ఎల్ లబ్ధిదారులకు అన్యాయం చేసిన ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలకు సిఫారసు చేస్తానన్నారు. ఈ విషయంపై ఆమె ఎంపిడిఓ, తహశీల్దార్‌తో మాట్లాడుతూ జరిగిన సంఘటన వాస్తవమేనని ఫీల్డ్ అసిస్టెంట్ నిర్లక్ష్యంగా వ్యవహరించినందునే ఇలా జరిగిందన్నారు. ప్రస్తుతం మండలస్థాయిలో ఆన్‌లైన్ ఆప్షన్ లేనందున ఉన్నతాధికారులతో మాట్లాడి లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే అక్కడి నుంచే జడ్పీ సిఇఓ టి.వెంకటేశ్వరరావు, డుమా పిడి తదితరులతో ఫోన్‌లో మాట్లాడి చినగుడిపాలలోని 99 మంది లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరుతూ జరిగిన సంఘటనను వారి దృష్టికి తీసుకువెళ్లారు.

## విద్యార్థినులకు వృత్తి నైపుణ్య శిక్షణ

### రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహణ

విజయనగరం : ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి విద్యార్థి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని కలిగి వుండటం తక్షణ అవసరమని సాంఘిక సంక్షేమ గురుకులాల జిల్లా సమన్వయ అధికారిణి బి.చంద్రావతి అన్నారు. విద్యార్థినులకు కంప్యూటర్ వినియోగంలో ప్రాథమిక అవగాహన కలిగించేందుకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థతో కలసి పనిచేస్తున్నామని చెప్పారు. నెల్లిమర్లలోని బాలయోగి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినులకు స్థానిక ఎం.వి.జి.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణను జిల్లా సమన్వయ అధికారి చంద్రావతి శుక్రవారం ప్రారంభించారు. పదిరోజులపాటు నిర్వహిస్తున్న ఈ శిక్షణలో తొమ్మిదో తరగతి చదువుతున్న 39 మంది విద్యార్థినులు పాల్గొంటున్నట్టు చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎం.వి.జి.ఆర్.కళాశాల ప్రిన్సిపాల్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ రామచంద్రరాజు, నెల్లిమర్ల బాలయోగి గురుకులం ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి, శిక్షకులు ఏ.వినయ్, జి.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## నేటి ధర్నాను జయ ప్రదం చేయాలి

బొండపల్లి : పెన్సన్ సాధనాసమితి ఆధ్వర్యంలో ఈనెల పదో తేదీన విజయనగరంలోని కలెక్టరేట్ వద్ద ఉదయం పది గంటలకు కంట్రిబ్యూటరీ పెన్సన్ విద్యను రద్దు కోరుతూ దర్నా నిర్వహిస్తున్నట్లు మండల యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి సి.హెచ్. ఈశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. పాత పెన్సన్ విధానంను పునరుద్దరించాలనే డిమాండ్‌తో ఉపాధ్యాయ సంఘాలు ధర్నా చేపట్టాయనానరు. ఈ ధర్నా కార్యక్రమంలో తమ నిరసనను తెలియజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. సిసిఎస్ రద్దుపై అన్ని రాజకీయ పక్షాలు తమ వైఖరిని ప్రకటించాలని, భయంకరమైన సిపిఎస్ భూతాన్ని తరిమి కొట్టాలని ఈశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ దర్నా కార్యరకమంలో మండలంలోని ఉపాధ్యాయ, ఉద్యోగులతో పాటు కొత్త పెన్సన్‌పొందుతున్న వారందరూ దర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తొలుత మండల విద్యావనరుల కేంద్రం వద్ద ధర్నాకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించడం జరగింది. ఈ కార్యక్రమంలో అప్పారావు, జగదీష్, ఎల్.గోపి, వెంకటరావు, బి.వి.రమణ, రమేష్, డి.రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రయోగ పరీక్షలను పరిశీలించిన ఆర్‌ఐఓ

బొండపల్లి : మండలంలోని గొట్లాం జూనియర్ కళాశాలలో ప్రయోగపరీక్షల నిర్వహణను శుక్రవారం ప్రాంతీయ పర్యవేక్షణాధికారి (ఆర్‌ఐఓ) విజయలక్ష్మి పరిశీలించారు. ఈమేరకు విద్యార్థుల ప్రయోగాలను ఆమె నిశితంగా పరిశీలించారు. ఈ పరీక్షలు జరుగుతున్న తీరు పట్ల ఆర్‌ఐఓ విజయలక్ష్మి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈమె వెంట కళాశాల ప్రధానాచార్యులు మురళి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం కోసమే చెరువుల్లో మట్టితీత పనులు

### శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

వేపాడ : రైతుల సంక్షేమం కోసమే నీరు చెట్టు పథకంలో చెరువుల్లో మట్టి తీత పనులకు నిధులు చేయడం జరుగుతుందని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. మండలంలోని పెద గుడిపాల, వేపాడ రెవిన్యూలోని జగ్గరాజు చెరువు తోము చెరువుల్లో నీరు, చెట్టు పనులకు శుక్రవారం ఎమ్మెల్యే కోళ్ల భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర విభజనతో ఆర్థిక లోటు ఉన్నప్పటికే ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధుల కేటాయింపులో రాష్ట్రానికి అన్యాం చేస్తున్నప్పటికి అభివృద్ధి పనులు కుంబుపడకుండా ముందుకు సాగుతున్నారు.

# సిరీస్ విజయంతో నయా చరిత్ర!

## సిద్ధమౌతున్న భారత్ .. గెలిస్తే.. నంబర్ వన్ పదిలం



జోహన్నెస్‌బర్గ్: దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లో ఇప్పటిదాకా భారత్‌దే పూర్తి ఆధిపత్యం. ఇక ఈ పర్యటనలో మరో చరిత్ర స ృష్టించేందుకు టీమిండియా అడుగుదూరంలో నిలిచింది. గత మ్యాచ్‌లో విజయంతో దక్షిణాఫ్రికాలో ఆ జట్టుపై మూడు విజయాలు సాధించిన ఘనతను సొంతం చేసుకున్న భారత్.. సిరీస్ విజయంతో నయా చరిత్ర సృష్టించేందుకు సిద్ధమవుతోంది. ఎందుకంటే సఫారీ గడ్డపై భారత జట్టు ఇప్పటివరకూ వన్డే సిరీస్‌ను గెలిచిన దాఖలాలు లేవు. దాంతో భారత్ ముందు వన్డే సిరీస్‌ను గెలిచేందుకు ఒక సువర్ణావకాశం. శనివారం ఇక్కడ సాయంత్రం గం. 4.30 ని.లకు ఇరు జట్ల మధ్య నాల్గో వన్డే ఆరంభం కానుంది. ఈ మ్యాచ్‌లో భారత్ గెలిచి కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టాలని భావిస్తుండగా, రేపటి మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌లో నిలవాలని సఫారీలు యోచిస్తున్నారు.

డర్బన్‌లో జరిగిన తొలి వన్డేలో ఆరు వికెట్ల తేడాతో గెలిచిన టీమిండియా.. సెంచూరియన్‌లో జరిగిన రెండో వన్డేలో తొమ్మిది వికెట్లతో ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. ఇక మూడో వన్డేలో 124 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. దాంతో సఫారీ గడ్డపై ఆ జట్టును అత్యధిక పరుగుల తేడాఓ ఓడించిన ఘనతను భారత్ సొంతం చేసుకుంది. ఈ మూడు వన్డేల్లో దక్షిణాఫ్రికాకు ఏ మాత్రం అవకాశం ఇవ్వని కోహ్లి సేన నాల్గో వన్డేలో కూడా ఫేవరెట్‌గా బరిలోకి దిగుతుంది.

1992-93లో తొలిసారి సఫారీ పర్యటనకు వెళ్లిన టీమిండియా రెండు విజయాల్ని మాత్రమే సాధించింది. కాగా, 2010-11 సీజన్‌లో ధోని నేతృత్వంలోని భారత్ జట్టు దక్షిణాఫ్రికాలో పర్యటించినా రెండు విజయాలతో సరిపెట్టుకుంది.ఆ పర్యటనలో 2-1తో వన్డే సిరీస్‌లో ఆధిక్యంలో నిలిచిన టీమిండియా.. సిరీస్‌ను 2-3తో ముగించింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత సిరీస్‌ను ముందుగానే ఒడిసి పట్టుకుని సఫారీలకు ఏమాత్రం అవకాశం ఇవ్వకూడదనేది కోహ్లి సేన యోచన. అయితే ఇంకా మూడు వన్డేలు మిగిలి ఉండటంతో వాటిలో విజయం సాధించి సిరీస్‌ను సమం? చేయడానికి దక్షిణాఫ్రికా తమ ప్రణాళికలకు పదును పెడుతోంది. నాల్గో వన్డేలో భారత జట్టు దాదాపు ఎటువంటి మార్పులు లేకుండా బరిలోకి దిగే అవకాశం ఉంది. కాగా, దక్షిణాఫ్రికా జట్టులో ఏబీ డివిలియర్స్ చేరడం వారి శిబిరంలో ఆనందం వ్యక్తమవుతోంది.

### గెలిస్తే.. నంబర్ వన్ పదిలం

దక్షిణాఫ్రికాతో నాల్గో వన్డేలో భారత జట్టు గెలిస్తే నంబర్ వన్ ర్యాంకును పదిలంగా ఉంచుకుటుంది. సెంచూరియన్‌లో జరిగిన రెండో వన్డే తర్వాత అగ్రస్థానాన్ని దక్కించుకున్న భారత జట్టు.. మూడో వన్డేలో గెలిచి ఆ స్థానాన్ని మరింత మెరుగుపరుచుకుంది. అయితే ఈ సిరీస్‌ను భారత జట్టు 4-2తో గెలిచిన పక్షంలోనే అగ్రస్థానం నిలుస్తుంది. మ్యాచ్‌లో టీమిండియా గెలిచిన పక్షంలో మిగతా రెండు మ్యాచ్‌లతో సంబంధం లేకుండా సిరీస్‌ను నంబర్ వన్ ర్యాంకుతో ముగిస్తుంది.

# గీతం కంప్యూటర్ ఇంజనీరింగ్ విద్యార్థి 'టెక్సలెన్స్'



విశాఖపట్నం: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థుల సాంకేతిక యువజనోత్సవం టెక్సలెన్స్-2018 శుక్రవారం ఘనంగా వందలాది మంది విద్యార్థుల సమక్షంలో ప్రారంభం అయింది. ఫార్టా లు ల్యాబ్స్ సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్, శాస్త్రవేత్త సంజయ్ దేశ్‌పాండే ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థి ఉత్సవాలను ప్రారంభించారు.

సాంకేతిక రంగంలో సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీలకు ప్రాధాన్యత పెరుగుతున్న దృష్ట్యా వాటిపై లోతైన అవగాహన పెంచుకోవాలని సూచించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఇంజనీరింగ్ కోర్సులలో మార్పులు చేస్తున్నామన్నారు. సైబర్ సెక్యూరిటీ, బిగ్ డేటా అనలటిక్స్ వంటివి విద్యార్థులకు కోర్సులో భాగంగా చేశామన్నారు.

కార్యక్రమానికి కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ కె.తమ్మిరెడ్డి, ఫ్యాకల్టీ సలహాదారు ప్రొఫెసర్ పి.వి.నాగేశ్వరరావు, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ డాక్టర్ టి.శంకరరావు, విద్యార్థి విభాగం డైరక్టర్ అవినాష్ జనా తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వర్క్‌షాప్‌లను, పోటీలను, చర్చా కార్యక్రమాలను నిర్వహించారు.కి పైగా అధ్యయన పత్రాలను వివిధ విశ్వవిద్యాలయాల నిపుణులు ఈ సదస్సులో సమర్పిస్తారని వెల్లడించారు.

# అమెరికా గుబులు.. మార్కెట్ బెంబేలు

## బ్యాంకు షేర్ల పతనంతో మరింత కుదేలు .. 400 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్

ముంబయి: భారీ నష్టాలతో దేశీయ మార్కెట్లు మరోసారి కుదేలయ్యాయి. వరుస నష్టాల నుంచి తేరుకున్నాయనుకునేలోపే అమెరికా మార్కెట్ల రూపంలో మళ్లీ బెంబేలెత్తాయి. దీనికి తోడు బ్యాంకింగ్ షేర్లు కూడా కకావికలం కావడం మార్కెట్ సెంటిమెంట్‌ను తీవ్రంగా దెబ్బతీసింది. దీంతో శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో సూచీలు భారీ నష్టాలను చవిచూశాయి. సెన్సెక్స్ 400 పాయింట్లు కోల్పోగా.. నిఫ్టీ 10,500 దిగువకు పడిపోయింది.

గురువారం నాటి ట్రేడింగ్‌లో అమెరికా మార్కెట్లు భారీగా పతనమయ్యాయి. ఆ ప్రభావం దేశీయ మార్కెట్లపై పడటంతో ఆరంభంలోనే సూచీలు నష్టాల బాట పట్టాయి. ప్రీ ట్రేడింగ్‌లో సెన్సెక్స్ దాదాపు 500 పాయింట్లు దిగజారింది. ఆ తర్వాత కాస్త కోలుకున్నట్లు కన్పించినా.. బ్యాంకింగ్ షేర్ల పతనంతో నష్టాల నుంచి బయటపడలేకపోయింది. నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 407 పాయింట్లు కోల్పోయి 34,006 వద్ద, నిఫ్టీ 122 పాయింట్ల నష్టంతో 10,455 వద్ద స్థిరపడ్డాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ. 64.37గా కొనసాగుతోంది.

ఎన్‌ఎస్‌ఈలో యస్ బ్యాంక్, ఎస్‌బీఐ, ఇన్ఫోసిస్, అరబిందో ఫార్మా, టెక్ మహీంద్రా షేర్లు నష్టపోయాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, సిప్లా, టాటాస్టీల్, లుపిన్, ఏషియన్ పెయింట్స్ తదితర షేర్లు ఫర్వాలేదనిపించాయి.

# ప్రతీ వికెట్టూ ప్రత్యేకమైనదే



కింబర్లే: తాను తీసిన 200 వికెట్లలో ప్రతి వికెటూ ప్రత్యేకమైనదే అని అంటున్నారు భారత మహిళా క్రికెటర్ జులన్ గోస్వామి. తాజాగా దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో వన్డేలో ఓ వికెట్ పడగొట్టడంతో జులన్ వన్డే క్రికెట్లో 200 వికెట్లు పడగొట్టిన తొలి మహిళా క్రికెటర్‌గా రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జులన్ మాట్లాడుతూ..ఇప్పటి వరకు నేను తీసిన ప్రతి వికెట్ నాకు గుర్తుంది. నా తొలి వికెట్ 2002లో ఇంగ్లాండ్‌పై సాధించా. చెన్నైలో జరిగిన మ్యాచ్‌లో కారోలిన్ అట్కిన్స్ గాల్లోకి లేపిన బంతిని మిథాలీరాజ్ క్యాచ్ పట్టింది. ఇప్పటి వరకు నేను సాధించిన ప్రతి వికెట్టూ నాకెంతో ప్రత్యేకమైనది అని జులన్ తెలిపింది.

నేను 200 వికెట్ల మైలు రాయిని అందుకున్న మ్యాచ్‌లో విజయం సాధించడం కూడా చాలా సంతోషంగా ఉంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా భారత్-దక్షిణాఫ్రికా మధ్య చివరి వన్డే శనివారం జరగనుంది. ఇప్పటికే 2-0తో భారత్ సిరీస్‌ను గెలుచుకున్న సంగతి తెలిసిందే.

# బీచ్‌ఫ్రంట్ రీ డవ్‌లప్‌మెంట్ మాస్టర్‌ప్లాన్‌ను ఆకర్షణీయంగా ఉపయోగకరంగా రూపొందించండి

## జిల్లా కలెక్టర్, ప్రత్యేక అధికారి ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: విశాఖపట్నం జోన్ ఫ్రంట్ రీ డవ్‌లప్‌మెంట్ మాస్టర్ ప్లాన్‌ను అత్యంత ఆకర్షణీయంగా, ఉపయోగకరంగా రూపొందించాలని జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ప్రత్యేక అధికారి ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాల్‌లో మాస్టర్‌ప్లాన్ రూపొందించే ఐ.ఎన్.ఐ (ఐ.ఎన్.ఐ డిజైన్ స్టూడియో ప్రైవేట్ లిమిటెడ్) సంస్థ ప్రతినిధులు, జీవీఎంసీ కమిషనర్ హరి నారాయణన్, మాస్టర్‌ప్లాన్ స్టేక్‌హోల్డర్స్‌తో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. బీచ్ ఫ్రంట్‌లో అభివృద్ధి చేయాల్సిన పార్కులు, పార్కింగ్, రెస్ట్ రూంలు, పిక్‌నిక్ ఫెసిలిటీస్, ఫిషింగ్, రిక్రియేషనర్ ప్లే గ్రౌండ్స్, ఇ కాలనీ బయోడైవర్సీటీతో పురాతన జీవనశైలి ప్రకారం మాస్టర్‌ప్లాన్ వుండాలని సూచించారు. కమిషనర్ హరినారాయణన్ సమావేశం నేపథ్యం, లక్ష్యాలను గురించి వివరించారు. ఐ.ఎన్.ఐ సంస్థ ప్రతినిధులు ప్రాజెక్టు పరిధి, సైట్ ఎనాలసిస్, మాస్టర్‌ప్లాన్ గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్కే బీచ్ ఫ్రంట్, బీచ్ ప్రాంతాలలో అభివృద్ధికి దోహద పడేలా పర్యాటక శాఖతో సమన్వయ పరుచుకుని మాస్టర్‌ప్లాన్ సమగ్రంగా రూపొందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిసిపి మహేంద్రపాత్రుడు, ఎస్‌ఇ వినయ్‌కుమార్, వివిధ సంస్థలకు చెందిన అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# కమాండ్, కమ్యూనికేషన్ సెంటర్ పనులు సత్వరం పూర్తిచేయండి



విశాఖపట్నం: స్మార్ట్ సిటీలో భాగంగా ఏర్పాటు చేస్తున్న కమాండ్, కమ్యూనికేషన్ సెంటర్ పనులను సత్వరం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ప్రత్యేక అధికారి ప్రవీణ్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం ఆయన కమాండ్, కమ్యూనికేషన్ సెంటర్ పనులను పరిశీలించి, ఆ పనులను షెడ్యూల్ వారీగా వివరాలను తెలుసుకున్నారు. జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ విభాగాల వారీగా ఏర్పాటు చేస్తున్న సమాచారం గురించి వివరించారు. తొలుత ఎల్ అండ్ టి ప్రతినిధి రామకృష్ణ కమాండ్, కమ్యూనికేషన్ సెంటర్ నిర్వహణ, లక్ష్యాలను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి మూడవ వారంలోగా అన్ని మాడ్యూల్స్‌ను పూర్తిస్థాయిలో పూర్తిచేసి, వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్మార్ట్‌సిటీ ఎస్‌ఈ వెంకటేశ్వరరావు, ఇఇ సుధాకర్, సాంకేతిక ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గీతంలో భారత్-ఆసియాన్ భాగస్వామ్య సదస్సు

# పలువురు రాయబారుల రాక

విశాఖపట్నం: ఆసియాన్ కూటమిలోని 10 దేశాలతో భారత భాగస్వామ్యం గత 25 సంవత్సరాల ప్రగతి అనే అంశం పై గీతం అంతర్జాతీయ వాణిజ్య విద్యా విభాగం (జిఎస్‌ఐబి), ఎగుమతుల దిగుమతుల బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎగ్జిమ్ బ్యాంక్) సంయుక్తంగా ఈ నెల 10వ తేదిన సదస్సును నిర్వహిస్తున్నాయని జిఎస్‌ఐబి సంయుక్త సంచాలకులు ప్రొఫెసర్ కె.కె.నారాయణన్ తెలిపారు. భారత్-ఆసియా భాగస్వామ్యం ప్రపంచీకరణ ప్రభావం, ఆర్థిక మార్పులు, పరస్పర సహకారం వంటి అంశాలపై నిపుణులు చర్చిస్తారని తెలిపారు. ఈ భాగస్వామ్య సదస్సుకు మయన్మార్ రాయిబారి మాయ్ క్యూ అంగ్ సహ పలువురు కాన్సులేట్ అధికారులు, విదేశీ వాణిజ్య విభాగం అధికారులు పాల్గొన్నారు.






# పట్టాలెక్కిన 300వ డీజిల్ లోకో



విశాఖపట్నం: డీజిల్ లోకో షెడ్డు మరో మైలు రాయిని దాటింది. 300వ డీజీల్ లోకో పట్టాలపైకి తెచ్చి మైలు రాయిని సాధించింది. డివిజనల్ రైల్వే మేనేజర్ ముకుల్ శరన్ మధూర్ జెండా ఊపి దీనిని ప్రారంభించారు. దీని చేరికతో దేశంలో అత్యంత లోకోలకు కల్గిన లోకోపట్నంగా విశాఖపట్నం లోకో షెడ్డు ఘనత సాధించింది. ఇంతర పట్టణాలతో పోలిస్తే విశాఖపట్నం లోకో షెడ్డు 9.48 శాతం అధికంగా లోకోలకు పట్టాలపైకి తెచ్చింది. రీమోట్ మానిటరింగ్‌తో అత్యంత అధునాతన సాంకేతికతతో 300వ లోకో పట్టాలెక్కింది. 54 లోకో మోటివ్‌లకు కల్గిన విశాఖ లోకో షెడ్డు ప్రఖ్యాత రాజధాని ఎక్స్‌ప్రెస్ డిజిల్ లోకోను కూడా తానే రూపొందించడం విశేషం.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com